


19వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## గ్రేటర్ హైదరాబాద్

మంగళవారం 10 ఫిబ్రవరి 2026 పేజీలు 10


# రాష్ట్ర స్థాయిలో సిఎం కప్ తప్పక సాధించాలి

## జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః సి.ఎం. కప్‌-2025 సెకండ్ ఏడిషన్‌ను తప్పక సాధించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. సి.ఎం. కప్ రెండో ఏడిషన్ జిల్లా స్థాయి క్రీడా పోటీలను సికింద్రాబాద్‌లోని జింఖానా గ్రౌండ్స్‌లో జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణి,జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సుధాకర్‌లతోకల్సి జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూః గత రెండు సార్లుకూడా సి.ఎం. కప్ పోటీల్లో హైదరాబాద్ జిల్లా అత్యుత్తమ ప్రతిభ చూపి విజయం సాధించిందని ఆయన గుర్తు చేశారు. ఈ సారికూడా అదే స్థాయిలో ప్రతిభను కనబర్చి,శ్రమతోపాటు నిబద్ధతతో పోటీల్లో పాల్గొని,విద్యార్థులను ప్రొత్సహించాలన్నారు. ఈనెల 9వ తేదినుంచి 12వ తేదివరకు జింఖానా గ్రౌండ్స్‌తోపాటు వివిధ క్రీడా మైదానాల్లో నిర్వహించడం జరుగుతుందని, ఇందుకుగాను 10వేల మంది విద్యార్థులు క్రీడల్లో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్లు చేసుకున్నారన్నారు. జిల్లాకు గత క్రీడల్లో దాదాపు 183కిపైగా మెడల్స్ సాధించడం జరిగిందని, ఈ పోటీలో 43 క్రీడలు 16 మండలాల విద్యార్థులు పాల్గొనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. గెలుపు,ఆత్మవిశ్వాసం సంతృ ప్తిని ఇస్తే, ఓటమ నిరాశకు దారి తీయ కుడదని,ఓటమిని ఒక పాఠంగా తీసుకుని త దు పరి పోటీల్లో మెరుగైన

మిగతా 2లో

# సాయి నగర్ కాలనీ సమస్యలపై పాదయాత్ర

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : సోమవారం కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కూకట్ ఈ డివిజన్లోని సాయి నగర్ కాలనీను సందర్శించి, కాలనీవాసుల తరఫున వివరించిన డ్రైనేజ్ రోడ్డు సమస్యలను పరిశీలించారు. ఎమ్మెల్యే కృష్ణారావు సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు అధికారులను మార్గదర్శకంగా సూచిస్తూ, రోడ్డు మరమ్మత్తులకు అవసరమైన నిధుల కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, సంతోష్, ప్రభాకర్, విష్ణు, అలాగే బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలే నా బలం, వారి నమ్మకమే నా ప్రేరణ

## ఎమ్మెల్యే కె.పి. వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : ప్రజలే తన బలమని, వారి నమ్మకమే తనకు ప్రేరణగా నిలుస్తుందని, ప్రజలతో పాటు నడుస్తూ సేవ చేయడమే తన ధ్యేయమని బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద తెలిపారు. సోమవారం పేట్ బషీరాబాద్‌లోని తన క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన రోజువారీ ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, వినతులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి అంశాన్ని ఓపికగా విని, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని సమస్యలను వేగంగా పరిష్కరించేలా చర్యలు చేపడతామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. అలాగే సామాజిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలకు సంబంధించిన ఆహ్వానాలను కూడా ప్రజల నుంచి స్వీకరించి, ప్రతి కార్యక్రమంలో పాల్గొని ప్రజలతో మరింత సన్నిహితంగా ఉండాలన్న తన సంకల్పాన్ని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సంక్షేమ సంఘాల నాయకులు, సభ్యులు, వివిధ కాలనీల వాసులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వెస్ట్ ఆగమయ్య నగర్‌లో రెయిన్ వాటర్ ట్రంక్ లైన్, సీసీ రోడ్డు ప్రారంభం



ఎల్బీనగర్, మేజర్ న్యూస్ ప్రతినిధి : మాన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని వెస్ట్ ఆగమయ్య నగర్ కాలనీలో రెయిన్ వాటర్ ట్రంక్ లైన్ సీసీ రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరై అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో చిన్నపాటి వర్షానికే పై కాలనీల నుంచి వచ్చే వర్షపు నీటితో ఈ ప్రాంతం జలమయం అయ్యేదని గుర్తు చేశారు. ప్రస్తుతం ఆ సమస్యలు పూర్తిగా పరిష్కారమయ్యాయని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ముంపు ప్రాంతాలను గుర్తించి భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. నియోజక వర్గ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి, మాజీ అధ్యక్షులు జగదీష్ యాదవ్, టంగుటూరి నాగరాజు, యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి, కన్నా, కాలనీ గౌరవ అధ్యక్షులు బాలరాజ్ గౌడ్, ఆంజనేయులు, అధ్యక్షుడు యాదయ్య, సెక్రటరీ వసుధ, కోశాధికారి సుజాత, జనార్దన్ రెడ్డి, బోసు వెంకటయ్య చారి, గోవర్ధన్, ఉమేష్ కుమార్, రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు





నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా సోమవారం పార్టీ కార్యకర్తలు నాయకుల మధ్య ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు కలిసి ఆమెను కలిసి శాలు వాతో సత్కరించి, పుష్పగుచ్చాలను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్లు, మాజీ కో-ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, యువ నాయకులు, జీహెచ్ఎంసీ నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని ఆయా ప్రాంతాల నాయకులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ కాలనీల ప్రజలు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కోలన్ నీలా గోపాల్ రెడ్డి తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## టీఎన్జీవో సంఘంపై అసత్య వార్తను ప్రచురించిన ఓ ప్రముఖ దినపత్రికలో వచ్చిన కథనం శీర్షికపై ఖండించిన టి.ఎన్.జి.వో.కేంద్ర సంఘం

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఓ ప్రముఖ తెలుగు దినపత్రికలో టి.ఎన్.జి.వో. నేతలమీద వచ్చిన ప్రత్యేక శీర్షిక కథనం ప్రచురితమైన వార్తను టి.ఎన్.జి.వో. కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఎస్.ముజీబ్‌హుస్సేనీలు తీవ్రస్థాయిలో ఖండిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కథనంపై తమ సంఘం తీవ్రంగా ఖండిస్తున్నట్లు వారు జారీ చేసిన ప్రకటనలో తెలిపారు. 80 సంవత్సరాల సుధీర్ఘ పోరాట చరిత్ర కలిగిన సంఘం ఎల్లప్పుడు ఉద్యోగుల హక్కుల సాధనలోనే కాకుండా 610 జి.వో.ను సాధించి అంతిమంగా ప్రత్యేక రాష్ట్ర ఉధ్యమంలో ముందుండి తెలంగాణను సాధించిన సంఘంగా చరిత్రలో గుర్తింపు ఉన్న సంఘంమీద అసత్య ఆరోపణలు చేయడం ఎంతో దుర్మార్గమంటూ వారు మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో 80 సంవత్సరాల చరిత్రకు మసక తెచ్చిన వార్తలో నిజాలు లేవని,టి.ఎన్.జి.వో. సంఘంలో గెజిటెడ్ అధికారులు ఏవరులేరని,గతంలో ఎన్జీవో కేడర్‌లోఉండి గెజిటెడ్ స్టేటస్‌కు ఇచ్చినప్పటికి సర్వీస్ నిబంధనలు మార్పు చేయకుండా గెజిటెడ్ స్కేల్ ఇవ్వకుండా కేవలం పేరుకే గెజిటెడ్ స్టేటస్ ఇవ్వడంవల్ల ఉపయోగంలేదని,ఆ కేడర్‌లను టిఎన్జీవో సంఘంలో కొనసాగడానికి రాష్ట్ర ప్రభుత్వం డిప్యూటీ తహసిల్దార్లకు అనుమతించిందన్నారు.అదే పద్ధతిలో సూపరింటెండెంట్ కేడర్‌కు ప్రమోషన్స్ వచ్చే విధంగా అదనపు గెజిటెడ్ పోస్టులను మంజూరు చేయకుండా కేవలం ఆప్‌డేట్‌చేసి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్స్ అక్కౌంట్స్ ఆఫీసర్స్‌గా పేరును మార్చి,గెజిటెడ్ స్కేల్ ఇవ్వకుండా సర్వీస్ నిబంధనలను చేయకుండా గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వకుండా గెజిటెడ్ అధికారి స్థాయికి పెంచడంవల్ల ఏలాంటి ఉపయోగం లేదన్నారు. ఏ ఏ పోస్టులు గెజిటెడ్ స్థాయిని కల్పించిన పోస్టులను సంఘంలో కొనసాగించేటట్లు 2010 లోనే తీర్మానం చేసి,ప్రభుత్వానికి పంపించడం జరిగిందన్నారు. ఒకవేళ అలాంటి అవకాశం లేకుంటే సంఘం పేరును తెలంగాణ నేటివ్ గవర్నమెంట్ ఆఫీసర్స్ యూనియన్‌గా మార్చడానికి కూడా స్టాండింగ్ కౌన్సిల్‌లో తీర్మానంచేసి ప్రభుత్వ అనుమతికి పంపించడం జరిగిందన్నారు. మిగతా సంఘాలకు అభ్యంతరం ఏందుకు ఉండాలనిప్రశ్నిస్తూ దేశ రాజ్యాంగాన్ని ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ఆనేక సార్లు సవరణ చేసిన సందర్భాన్ని వారు గుర్తు చేస్తూ,తమ సంఘంలో కూడా సమయానికి అనుగుణంగా మార్పులతో సరవణను ప్రతిపాదించినదానిమీద దుర్మార్గంగా వార్తలు రాయిస్తున్న వారెవరో మాకు తెలుసని,సమయం వచ్చినప్పుడు వాళ్ళ సంగతిని ప్రజాస్వామిక పద్ధతిలో ఏదుర్కొంటామన్నారు. ప్రతి ప్రభుత్వ శాఖల్లో జూనియర్ అసిస్టెంట్ స్థాయి పోస్టులను రద్దు చేసి, గెజిటెడ్ అధికారుల సంఖ్యను పెంచడం,కొత్త జిల్లాలు,జోనల్ పోస్టుల్లో కన్ఫ్యూషన్ చేయడం,నాన్ గెజిటెడ్ ఉద్యోగుల పే స్కేల్స్‌ను పెంచకపోవడం,ప్రమోషన్‌లకోసం అదనపు గెజిటెడ్ పోస్టులను మంజూరు చేయకపోవడం,గెజిటెడ్ ఉద్యోగులకు వార్షిక సర్వీస్ వెరిఫికేషన్ పేరటి,డిపిసిల పేరిట,గెజిటెడ్ ఉద్యోగులకు సమ్మెలు చేసే హక్కు లేకపోవడంలాంటి ఆనేక కారణాలతో సంఘంలో చర్చించిన తర్వాతనే గెజిటెడ్ స్టేటస్‌లో చేర్చిన ఉద్యోగులను సంఘంలో కొనసాగించడానికి ప్రభుత్వ అనుమతితోనే చేస్తున్నామే తప్పా వేల కోట్ల ఆస్తులు సంఘానికి ఉన్నట్లు నిరూపించాల్సిన బాధ్యత ఆ దినపత్రికయే తగిన బాధ్యతను తీసుకోవాలన్నారు. ప్రభుత్వాల సహకారంతో,పూర్వ నాయకుల పోరాటంతో సంఘ భవనాలు ఏర్పడ్డాయని,అవి అంతిమంగా ప్రభుత్వ ఆస్తులుగానే ఉంటాయితప్పా, ఓ ఒక్కటి ఉద్యోగ సంఘాల నాయకులకు చెందదని,సంఘం భవనాలను ప్రజల ఆస్తులుగా మాత్రమే చూస్తామన్నారు. కోట రూపాయల కిరాయిలు,ఏక్కడ రావడంలేదని, భవనాల అరకొర కిరాయిలను కేవలం సంఘం కార్యక్రమాలకోసం మాత్రమే ఖర్చుచేస్తామని, వేల కోట్ల ఆస్తుల పేరిట సంఘాన్ని అప్రతిష్టపాలు చేస్తే సహించేదిలేదని వారు హెచ్చరించారు.

తమ సంఘం ఏల్లప్పుడు ప్రజల్లో భాగమైన ఉద్యోగుల హక్కులకోసం బరితెగించి కోట్లాడుతుందని,ఏన్ని అసత్య ప్రచారాలకు తలవొగ్గదని తెలంగాణ అభివృద్ధిలో ప్రభుత్వాలతో కల్సి పనిచేస్తుందని, హక్కులు,బాధ్యతలు రెండు కండ్లుగా పోరాడే సంఘం కేవలం సంఘం మాత్రమేనని నిన్నగాక మొన్న వచ్చిన కొంత మంది ఉద్యోగ సంఘం ముసుగులో టిఎన్‌జివో సంఘం మీద తప్పుడు ప్రచారం చేస్తున్నారని,వారికి తగిన గుణపాఠం ఉద్యోగులే చెబుతారని సంఘం రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్, ఎస్.ముజీబ్‌హుస్సేనీలు హెచ్చరించారు. టిఎన్జీవో సంఘంలో ఏప్పటినుండో పనిచేసేవారిని కొనసగిస్తే వారికి కడుపుమంట ఏందుకని,త్వరలోనే గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డిగారినికల్సి అన్ని విషయాలను చర్చిస్తామని,ఉద్యోగుల సమస్యలకు తగిన పరిష్కారం లభిస్తుందని వారు చెప్పారు. హైదరాబాద్ జిల్లా సంఘం అధ్యక్షులు విక్రమ్‌కుమార్,కార్యదర్శి కురాడి శ్రీనివాస్‌లుకూడా ఈ వార్తను తీవ్రంగా ఖండించారు.

# విజేత



ఇటీవల జరిగిన ఫస్ట్ మామిడిపల్లి హనుమాన్ పేట కమ్యూనిటీ హాల్లో శివాని ఆర్ట్స్ సారధ్యంలో జాతీయ నాటక పోటీలు వారు రోజులు పాటు నిర్వహించారు అందులో భక్త ప్రహ్లాద కెపిహెచ్బి కాలనీ ద్వితీయ బహుమతి సాధించింది ఉత్తమ దర్శకత్వం ఉత్తమ విలన్ అర్జున్ రావు ఉత్తమ నటి సురభి వెంగమాంబ ఉత్తమ సంగీతం నామ చంద్రబాబు నాయుడు ఉత్తమ బిఎల్ శ్రీరామ్ పాల్గొన్నారు: **ముషీరాబాద్ మేజర్ న్యూస్**

## రాష్ట్ర స్థాయిలో సిఎం కప్ తప్పక సాధించాలి

**మొదటి పేజి తరువాయి :** ప్రదర్శనకు ప్రేరణగా మార్చు కోవాలని క్రీడాకారులను ఉత్సాహపరిచారు. క్రీడలద్వారా క్రీడా స్ఫూర్తి,ఐక్యత, సహనం,క్రమశిక్షణ వంటి విలువలు అలవడతాయని,ఇవి జీవితంలోని ప్రతి దశలో ఉపయోగపడతాయన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా విద్యార్థులచే గౌరవ వందనను స్వీకరించి,టాస్ ద్వారా క్రీడలను ప్రారంభించి, గొప్ప కార్యక్రమాన్ని చేపట్టుచున్నందున విద్యాశాఖ అధికారులను,క్రీడల శాఖ అధికారులను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ మండల తహసిల్దార్ పాండు నాయక్,డిప్యూటీ ఏడ్యుకేషనల్ ఆఫీసర్ పరమేశ్వరమ్మ, ఆర్గనైజింగ్ సెక్రెటరి శ్రీదేవి,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,పి.ఈ.టి.లు,వివిధ క్రీడా సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.


**COURT NOTICE**
**IN THE COURT OF THE HON'BLE-V-ADDL. JUNIOR CIVIL JUDGE, RANGAREDDY DISTRICT AT: L B NAGAR**

**O.S. No. 878 of 2025**

**BETWEEN**

1. **Porika Radha Bhai** W/o Late Pratap Singh Aged about 56 Years, Occ: House Wife Resident of H.No.7-1-632/138, Bapu Nagar, Near Andhra Bank, Sanjeeva Reddy Nagar, Hyderabad, Telangana-500038.
2. **Porika Pushpalatha,** D/o Late Pratap Singh Aged about 37 Years, Occ: House Wife Resident of H.No.7-1-632/138, Bapu Nagar, Near Andhra Bank, Sanjeeva Reddy Nagar, Hyderabad, Telangana-500038.
3. **Porika Snehalatha,** D/o Late Pratap Singh Aged about 34 Years, Occ: Private Employee Resident of H.No.7-1-632/138, Bapu Nagar, Near Andhra Bank, Sanjeeva Reddy Nagar, Hyderabad, Telangana-500038.
4. **Porika Nandini,** D/o Late Pratap Singh Aged about 31 Years, Occ: House wife Resident of H.No.7-1-632/138, Bapu Nagar, Near Andhra Bank, Sanjeeva Reddy Nagar, Hyderabad, Telangana-500038.
5. **Porika Lokesh Naik,** S/o Late Pratap Singh Aged about 30 Years, Occ: Private Service Resident of H.No.7-1-632/138, Bapu Nagar, Near Andhra Bank, Sanjeeva Reddy Nagar, Hyderabad,Telangana-500038.

**...Plaintiffs No.1 to 5**

**And**

**1)The Tahsildar, Balapur Mandal, Ranga Reddy District, Telangana -500 112.**
**2)The Sub-Registrar, Champapet Mandal, Ranga Reddy Dist, Telangana-500 059.**
**3)All concerned ....Defendants**

To,
All concerned
NOTICE
Please take notice that the Plaintiffs have filed the said suit for declaration of legal heirs as the plaintiffs are the Only Legal Heirs of Late Porika Pratap Singh S/o Khethu Naik, Resident of H.No. 7-1-632/138, Bapu Nagar, Sanjeeva Reddy Nagar, Hyderabad, Telangana who died on 01-03-2022 against you (all concerned) and the notice displayed at the notice board of the above Court.
Therefore, you may appear before the said Hon'ble Court on 11-02-2026 at 10.30 am in person or through your Counsel failing which the Hon'ble Court may proceed in the case in accordance with law.

**(By ORDER OF THE COURT)**
**RAMISETTI NAGA HEMANAND**
**MULUGU MALLIKARJUNA & Associates**
**ADVOCATES**
**Counsel for the plaintiffs**
**Flat No. 204, Razack Enclave, P & T Colony Suncity, Hyderabad, Mob: 86861 87293**


# దోమల కాటుకు ప్రజలు బలి

- ఓటు రూపంలో తీర్పు చెబుతామంటున్న కెపిహెచ్‌బి వాసులు
- జీహెచ్‌ఎంసీ కళ్లుమూసింది.. దోమల బెడదతో కూకట్‌పల్లి వాసుల జీవితం అస్తవ్యస్తం
- జీహెచ్‌ఎంసీ నిర్లక్ష్యంపై ఆరోపణలు

కూకట్ పల్లి మేజర్ న్యూస్: కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని కెపిహెచ్బి కాలనీలో గత రెండు సంవత్సరాలుగా దోమల బెడద తీవ్రంగా పెరిగిపోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దోమల కారణంగా రాత్రిళ్లు నిద్ర లేకుండా పోవడంతో పాటు, పిల్లలు చదువుకోవడానికీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇంట్లో ఉన్న మహిళలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని వాపోతున్నారు. దోమల నివారణ కోసం జీహెచ్‌ఎంసీకి ఆన్లైన్ ద్వారా పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ, సమస్య పరిష్కారం కాకుండా ఫిర్యాదుల స్టేటస్‌ను క్లోజ్ చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గం మొత్తం మీద దోమల మందు పిచికారీ చేసే వాహనం ఒకటే ఉండటంతో, పూర్తిస్థాయిలో కాలనీలను కవర్ చేయలేని పరిస్థితి నెలకొందని తెలిపారు. ఈ విషయంలో జీహెచ్‌ఎంసీ శానిటేషన్ విభాగం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తోందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దోమల కారణంగా డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫీవర్ వంటి వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయని, చిన్నపిల్లలు, వృద్ధులు ఆస్పత్రిపాలవుతున్నారని స్థానికులు తెలిపారు. కొందరు ప్రాణాలు కోల్పోయిన ఘటనలు కూడా చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తామని చెప్పే ప్రభుత్వం తక్షణమే స్పందించి దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అలాగే రాబోయే ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ఈ పరిస్థితులపై కెపిహెచ్బి ఎంఐజీ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ బృందం స్పందిస్తూ, ప్రభుత్వం మరియు జీహెచ్ఎంసీ అధికారులు వెంటనే చర్యలు తీసుకోకపోతే ప్రజలు తమ అసంతృప్తిని తగిన సమయంలో ఓటు రూపంలో వ్యక్తం చేస్తారని హెచ్చరించారు.

## అవార్డులు అందుకున్న సుల్తాన్ బజార్ పోలీస్ అధికారులు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : నగర కమిషనర్ విసి సజ్జనార్ చేతుల మీదుగా సుల్తాన్ బజార్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కుంభం నరసింహ, డి ఐ ధర్మారావు , ఎస్సై సాయి రామ్ అవార్డులను అందుకున్నారు. పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో 2025 రెండవ, మూడవ క్వార్టర్ లో ఎక్స్ట్రా మైల్ అవార్డు, అప్రిసియేషన్ సర్టిఫికెట్ లు అందుకున్నారు. అవార్డులు ప్రజాసేవలో విశిష్ట ప్రదర్శన, అత్యున్నత నిబద్ధత చూపినందుకు వరించాయి. ఈ సందర్భంగా స్టేషన్ లో అధికారులు మాట్లాడుతూ, ఈ గుర్తింపు తమకు మరింత ఉత్తేజాన్ని, బాధ్యతను ఇచ్చిందన్నారు. తమకు సహకరించిన సంవత్సర సిబ్బంది, ఉన్నతాధికారులకు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు.

## లయన్స్ క్లబ్ సభ్యులు ఆర్థికంగా ముందుకు వచ్చి పేద విద్యార్థికి సహాయం



కూకట్ పల్లి మేజర్ న్యూస్: సూరారం కాలనీకి చెందిన శ్రీపతి ఉదయ్ కుమార్ ఆస్ట్రేలియాలో మైక్రో బయాలజీ లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదువుకునే అవకాశం దక్కించుకున్నప్పటికీ, ఆర్థిక పరిస్థితి బలహీనంగా ఉండటంతో సహాయం కోసం స్థానిక శాసనసభ్యులను ఆశ్రయించారు.

ఈ నేపథ్యంలో స్పందించిన లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ సభ్యులు ఫండ్ రైజ్ చేసి రూ. 1.30 లక్షలు జమ చేసి, సోమవారం ఉదయం ఎమ్మెల్యే కె. పి. వివేకానంద చేతుల మీదుగా విద్యార్థికి అందజేశారు. ఈ సందర్భంలో ఎమ్మెల్యే వివేకానంద , “రెండు రోజుల్లోనే విద్యార్థికి అండగా నిలిచేందుకు లయన్స్ క్లబ్ సభ్యులు ముందుకు రావడం సంతోషంగా ఉంది. పేద విద్యార్థులు, సామాన్యులు ఎప్పుడూ మాకు ప్రాధాన్యం. నియోజకవర్గంలో వైద్య, ఇంజనీరింగ్ విద్యను పూర్తి చేయాలనుకునే పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తూనే ఉంటాము అని అన్నారు. ఈ

కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ అధ్యక్షులు బిర్రు ఆంజనేయులు, డిస్టిక్ మాజీ గవర్నర్ విజయ్ కుమార్ శెట్టి, సీనియర్ సభ్యులు చల్లా శ్రీనివాస్ రెడ్డి, రామేశ్వర్ రెడ్డి, కోలా వెంకటేష్ ముదిరాజ్, శ్రీనివాస్ రెడ్డి, నరసింహులు గౌడ్, బాలరాజు, ప్రవీణ్, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిన్న కేసైనా పెద్ద బాధ్యత!

- సీఐ రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలో కేసు ఛేదన
- కేపీహెచ్‌బీ పోలీసుల వృత్తి నిబద్ధతకు మరో ఉదాహరణ




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ సీఐ రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలో పనిచేసిన క్రైమ్ టీమ్ కోల్పోయిన విలువైన బంగారు బ్రేస్‌లెట్‌ను స్వల్ప సమయంలోనే గుర్తించి ఫిర్యాదు రాలికి భద్రంగా అప్పగించింది. చిన్న కేసునైనా అత్యంత బాధ్యతగా తీసుకుని పరిష్కరించడంలో సీఐ రాజశేఖర్ రెడ్డి చూపిన నాయకత్వం స్థానికంగా ప్రశంసలు అందుకుంటోంది.సీఐ రాజశేఖర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, కెపిహెచ్బి ప్రాంతానికి చెందిన ఓ మహిళ ఈ నెల 5వ తేదీ మధ్యాహ్నం సుమారు 1.30 గంటల సమయంలో రోడ్ నెం.1లో రూబీ స్టోన్ డిజైన్ కలిగిన సుమారు 1.5 తులాల బంగారు బ్రేస్‌లెట్‌ను కోల్పోయారు. వెంటనే ఆమె కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, సీఐ ఆదేశాలతో దర్యాప్తు ప్రారంభించారు. సీఐ రాజశేఖర్ రెడ్డి పర్యవేక్షణలో కేపీహెచ్‌బీ క్రైమ్ టీమ్ సాంకేతిక ఆధారాలను సమర్థవంతంగా వినియోగించి బంగారు బ్రేస్‌లెట్‌ను గుర్తించి బాధితురాలికి భద్రంగా అప్పగించింది. ఈ చర్యతో పోలీస్ శాఖపై ప్రజల విశ్వాసం మరింత పెరిగిందని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పోయిందనుకున్న తన విలువైన బంగారు బ్రేస్‌లెట్ తిరిగి లభించడంతో ఫిర్యాదురాలు ఆనందం వ్యక్తం చేస్తూ, సీఐ రాజశేఖర్ రెడ్డి తో పాటు కేపీహెచ్‌బీ పోలీసులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## పేదలకు వైద్య సేవలకు ప్రాముఖ్యత : మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్




సీతాఫలమండి, మేజర్ న్యూస్: పేద రోగులను ఆదుకొనేందుకు ముఖ్యమంత్రి సహాయ నాధిని తాము సద్వినియోగం చేసుకుంటామని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన మేడిబావి ప్రాంతంలోని రాజేశ్వరి తీవ్ర అస్వస్థతకు గురై, సీతాఫలమండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని సహాయానికై ఆశ్రయించారు. వెంటనే స్పందించిన శాసనసభ్యులు పద్మారావు గౌడ్ ఆమెకు రూ. రెండు లక్షల విలువచేసే ఎల్ఓసి పత్రాన్ని ముఖ్యమంత్రి సహాయనిధి నుండి సమకూర్చి సోమవారం తన కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదలకు వైద్య సేవలను అందించడంలో తాము అగ్ర స్థానంలో నిలుస్తామని అన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన ప్రజల సమస్యల పరిష్కారానికి సీతాఫలమండిలోని తమ క్యాంపు కార్యాలయాన్ని సంప్రదించాలిన సూచించారు. కార్యక్రమంలో స్థానిక నేతలు, అధికారులు పాల్గొన్నారు.

## అటెన్షన్ డైవర్షన్ – ముగ్గురు నిందితుల అరెస్ట్ చేసిన పోలీసులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఈ నెల 08.02.2026న వారాసిగూడ పోలీస్‌స్టేషన్ క్రైమ్ టీమ్ అటెన్షన్ డైవర్షన్ (గమ్యం మళ్లించి మోసం చేయడం) కేసులో నిందితులైన ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి 5 గ్రాముల బరువు గల ఒక బంగారు ఉంగరాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన 05.02.2026న లలితానగర్, జామియా ఉస్మానియా రైల్వే స్టేషన్ ఎదురుగా చోటుచేసుకుంది. దీనిపై క్రైమ్ నెం.20/2026, సెక్షన్ 318(4), 303(2) బిఎన్ఎస్ కింద కేసు నమోదుచేసారు. నిందితుల పేర్లు సుభాష్ నాథ్ (23), కరణ నాథ్ (21), సోహన్ నాథ్ (23). 05.02.2026న ఇద్దరు అపరిచిత వ్యక్తులు ఫిర్యాదుదారుడు వెనిగళ్ళ రవి (62) వద్దకు వచ్చి, పూజలు చేస్తామనే నెపంతో నమ్మించి ఆయన వద్ద ఉన్న అరతులం బంగారు ఉంగరాన్ని తీసుకున్నారు. ఆ ఉంగరాన్ని మింగేసి, సమీపంలో ఆటోతో సిద్ధంగా ఉన్న మరో నిందితుడితో కలిసి వారు పారిపోయారు. సమాచారం అందిన వెంటనే, వారాసిగూడ పోలీసులు కేసు నమోదు చేసి, నిరంతరం సీసీటీవీ పర్యవేక్షణ మరియు ఇన్ఫార్మర్ల సహాయంతో నిందితులను గుర్తించి అరెస్ట్ చేశారు. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఈ నిందితులు జీవనోపాధి కోసం హైదరాబాద్‌కు వలస వచ్చి పహాడీషరీఫ్ వద్ద నివసిస్తున్నారు. వీరంతా కలిసి పథకం ప్రకారం ఆధ్యాత్మిక పూజల పేరుతో వృద్ధులను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఘటన జరిగిన రోజున మంచినీళ్ల కోసమని బాధితుడిని అడిగి, మాటల్లో దించి ఉంగరాన్ని అపహరించారు. సికింద్రాబాద్ జోన్ డీసీపీ రక్షిత కృష్ణమూర్తి, ఐపిఎస్, అదనపు డీసీపీ జె. నరసయ్య పర్యవేక్షణలో చిలకలగూడ ఏసీపీ కె. శశాంక్ రెడ్డి నేతృత్వంలో ఈ ఆపరేషన్ నిర్వహించారు. వారాసిగూడా ఇన్‌స్పెక్టర్ శ్రీ జి. రాజేందర్ గౌడ్, దర్యాప్తు అధికారి ఎ. పురేందర్ రెడ్డి మరియు క్రైమ్ సభ్యులు కె. గోపాల్ (ఎస్సై), సందీప్, శివరామ్, ధీరజ్, రజిత ఈ కేసును విజయవంతంగా ఛేదించారు.

## ‘చారిత్రిక భౌతిక వాదం’పుస్తకావిష్కరణ!




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : తరిమెల నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్టు (డా.వై.సుధీర్‌రెడ్డి)ఆధ్వర్యంలో అమెరికా యుద్ధోన్మాద దాడులు ,రూపాయి పతనం -అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం బాగ్‌లింగంపల్లి ఎస్వీకేలో జరిగింది. ‘చారిత్రిక భౌతికవాదం’(డా.ఆర్కే రచన) పుస్తకాన్ని ప్రొ.వకుళాభరణం రామకృష్ణ ఆవిష్కరించారు. డి.నరసింహారెడ్డి(ఆర్థికవేత్త),ప్రొ.తోట జ్యోతిరాణి(కాకతీయ యూనివర్సిటీ), భూపాల్ (రచయిత), ఎం.లక్ష్మి(స్త్రీ సంఘటన ప్రధానకార్యదర్శి) ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## మ్యాజిక్ షో !



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత చొక్కాపు వెంకటరమణ బాగ్‌లింగంపల్లి ఎస్వీకేలో మ్యాజిక్ షో నిర్వహించారు. పిల్లలు వినోదం విజ్ఞానం -అంశంపై ఈ ప్రదర్శన నిర్వహించారు. చిల్డ్రన్స్ లైబ్రరీ ఎస్వీకేలో బాలలకు అందుబాటులో ఉందని, పేరెంట్స్ తమ పిల్లలను లైబ్రరీకి తీసుకురావాలని చొక్కాపు కోరారు. పుస్తకపఠనం బాలలకు నేర్పాలని తెలిపారు.

## గ్వార్వి కార్యక్రమంలో కార్పొరేటర్ శైలజ, సిఐ రాజేందర్ గౌడ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: బౌద్ధనగర్, అంబర్ నగర్ కాలేవ్ నిర్వహించిన గర్వి కార్యక్రమంలో పాల్గొన్న బౌద్ధనగర్ కార్పొరేటర్ కంది శైలజ వారాసిగూడ సి.ఐ.

## ‘సంపూర్ణ స్వీయ రక్షణ’ సదస్సు



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం చిక్కడపల్లి శాఖ సంపూర్ణ స్వీయ రక్షణ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. సంస్థ 90యేళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా శివజయంతి వారోత్సవాలను నిర్వహించారు. జే.స్వప్న(మహిళాశిశు సంక్షేమ శాఖ ), ఎస్‌ఏ శైలజ(జిల్లా సంక్షేమ అధికారి), బీకే జయశ్రీ(చిక్కడపల్లి శాఖ బ్రహ్మకుమారీస్ ఇన్‌ఛార్జ్), ఇతర శాఖల ప్రతినిధులు శ్రీలత, సుమలత, లక్ష్మితేజస్విని ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యం

- ప్రజల మధ్యలో ఉంటా ప్రజా సంక్షేమం కోసం పని చేస్తా
- ప్రశాంత్‌నగర్ మహిళా భవన్ అభివృద్ధి పనుల శంఖుస్థాపనలో కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఅన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాలనీలలో మౌళిక సదుపాయల కల్పనకు ముందుకు సాగుతున్నానని కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు.వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ప్రశాంత్‌నగర్ కాలనీలో ఉన్న మహిళా భవన్ అభివృద్ధి పనులకు మహిళా మండలి సభ్యులతో కలిసి సోమవారం ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కార్పోరేటర్ మాట్లాడుతూ జిహెచ్ఎమ్‌సి పరిధిలో ఏ డివిజన్‌కు రాని నిధులను వనస్థలిపురంనకు తీసుకువచ్చి కాలనీలను అన్ని విధాలుగా అభివృద్ధి చేశబూనన్నారు. అసంపూర్తిగా ఉన్న మహిళా భవన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాన న్నారు. మహిళా భవన్‌లో డే కేర్ సెంటర్ ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. కొంతమంది ఆక్సీజన్ పార్క్ పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని కార్పోరేటర్ విమర్శించారు. కార్యక్రమంలో హైదరాబాద్ మార్కెట్ కమిటి డైరెక్టర్ నేలపాటి రామారావు, ప్రశాంత్‌నగర్ కాలనీ మాజీ అధ్యక్షుడు గోర్రం గోపాల్‌రెడ్డి, కనక దుర్గ ఆలయ కమిటి ప్రధాన కార్యదర్శి పద్మారెడ్డి, కాలనీ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, మహిళా మండలి అధ్యక్షురాలు సుకృత, సెక్రటరీ చంద్రకుమారి, యం. వాణి, పి. అరుణ, లక్ష్మి, కె.వాణి, జయవాణి, బి.అరుణ, మధుమతి, సులోచన, కుమారి, స్వరూపరాణి తదితరులు పాల్గొన్నారు.

## మియాపూర్ చౌరస్తాను పరిశీలించిన డీసీపీ ట్రాఫిక్ రంజన్ రథన్ కుమార్, ఏడీసీపీ హనుమంత్ రావు





మియాపూర్, మేజర్ న్యూస్ : మియాపూర్ ఎక్స్ రోడ్డును డీసీపీ ట్రాఫిక్ రంజన్ రథన్ కుమార్, ఏడీసీపీ హనుమంత్ రావులు సోమవారం సందర్శించి, అక్కడ కొనసాగుతున్న ట్రాఫిక్ అభివృద్ధి పనులను పరిశీలించారు.ఈ మేరకు మియాపూర్ ఎక్స్ రోడ్ ఫ్రీ లెఫ్ట్, మియాపూర్ బస్ స్టాప్ సర్వీస్ రోడ్, అదేవిదంగా మియాపూర్ మెట్రో పిల్లర్ నెం.600 సమీపంలో ఏర్పాటు చేస్తున్న యూ-టర్న్ పనులను పరిశీలించారు. వాహన రాకపోకలు సాఫీగా, నిరంతరంగా సాగేందుకు ఈ పనులు చేపట్టబడుతున్నాయని అధికారులు తెలిపారు.పనుల పురోగతిని సమీక్షించిన అధికారులు, సంబంధిత అధికారులకు, సిబ్బందికి అవసరమైన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.

## మైక్రోబయాలజీ గోల్డ్ మెడలిస్ట్‌కు ఎమ్మెల్యే కె.పి. వివేకానంద సహకారం



కొంపల్లి మేజర్ న్యూస్ : మైక్రోబయాలజీ డిగ్రీలో గోల్డ్ మెడల్ సాధించిన పేద విద్యార్థి శ్రీపతి ఉదయ్ కుమార్‌కు ఉన్నత విద్యలో కీలక సహకారం అందింది. ఆస్ట్రేలియాలోని ఆర్ఎంఐటి యూనివర్సిటీలో మైక్రోబయాలజీ విభాగంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదువుకునే అవకాశం లభించినప్పటికీ, ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఆయనకు ఆటంకం ఏర్పడింది. ఈ నేపథ్యంలో స్థానిక శాసనసభ్యులు, బి.ఆర్.ఎస్.ఎల్.పి. విప్ కె.పి. వివేకానందని విద్యార్థి ఆర్థిక సహాయం కోసం ఆశ్రయించారు. విద్యార్థి అభ్యర్థనకు వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ సభ్యుల దృష్టికి విషయం తీసుకెళ్లారు. ఎమ్మెల్యే సిఫారసుకు స్పందించిన లయన్స్ క్లబ్ సభ్యులు సోమవారం ఉదయం రూ.1,30,000 ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా విద్యార్థికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను సిఫారసు చేసిన మూడు రోజులలోనే విద్యార్థికి అండగా నిలిచిన లయన్స్ క్లబ్ సభ్యుల సేవా దృక్పథం అభినందనీయమని తెలిపారు. భవిష్యత్తులోనూ పేద విద్యార్థులకు ఇలాంటి సహకారం అందించాలని కోరారు. నియోజకవర్గంలోని పేద విద్యార్థులు వైద్య, ఇంజనీరింగ్ వంటి ఉన్నత విద్యను పూర్తి చేసుకునేందుకు తన వంతుగా ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ అధ్యక్షులు ఆంజనేయులు, డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్ విజయ్ కుమార్ శెట్టి, సీనియర్ సభ్యులు చల్లా శ్రీనివాస రెడ్డి, రామేశ్వర్ రెడ్డి, కోలా వెంకటేష్, ముదిరాజ్ శ్రీనివాస్ రెడ్డి, నరసింహులు గౌడ్, బాలరాజు, ప్రవీణ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## పాత నేరస్తుడి అరెస్టు -- 80 గ్రాముల బంగారం, 300 గ్రాముల వెండి స్వాధీనం



ఎల్బీనగర్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఇంటి తాళాలు పగలగొట్టి రాత్రివేళల్లో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న పాత నేరస్తుడు అగు మండే విజయ్‌కుమార్‌ను నాగోల్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుంచి సుమారు 80 గ్రాముల బంగారం, 300 గ్రాముల వెండి, 8 చేతి గడియారాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌరెల్లి గ్రామం, శ్రీ రుద్ర బృందావన్ కాలనీలో నివాసం ఉంటున్న డాక్టర్ నంద కిషోర్ ఇంట్లో జనవరిలో జరిగిన దొంగతనం కేసును పోలీసులు విజయవంతంగా చేధించారు. బాధితుడు ఇంట్లో లేని సమయంలో ఇంటి తాళం పగలగొట్టి బంగారు, వెండి ఆభరణాలు సహా విలువైన వస్తువులు చోరీ చేసినట్లు దర్యాప్తులో తేలింది. నాగోల్ పోలీస్ స్టేషన్ సీఐ మహమ్మద్ మక్బూల్ జానీ మాట్లాడుతూ, నిం దితుడు విజయ్‌కు మార్ చర్లపల్లి జైలులో పరిచయమైన మరో పాత నేరస్తుడు డెరింగుల హరిబాబుతో కలిసి మేడ్చల్, పఠాన్‌చేరు, కీసర, మేడిపల్లి, నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధుల్లో రాత్రివేళల్లో వరుసగా దొంగతనాలకు పాల్పడినట్లు గుర్తించినట్లు తెలిపారు.అరెస్టు అనంతరం నిందితుడిని సోమవారం కోర్టులో హాజరుపరిచగా, న్యాయమూర్తి ఆదేశాల మేరకు జైలుకు తరలించినట్లు సీఐ తెలిపారు. ఈ కేసును ఛేదించడంలో కృషి చేసిన ఎస్ఐ శివ నాగ ప్రసాద్, హెడ్ కాన్స్టేబుల్ శంషాద్దీన్, క్రైమ్ కాన్స్టేబుల్ సుభాష్, సాయిష్‌లను సీఐ మహమ్మద్ మక్బూల్ జానీ అభినందించారు

## జన్మదినం బహుమతి ప్రత్యేకను చాటుకుంటుంది



రహ్మత్‌నగర్ , మేజర్ న్యూస్.. రాష్ట్ర మైనారిటీ సంక్షేమం మరియు క్రిడా శాఖా మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ జన్మదినమును పురస్కరించుకొని ఆదివారం రాత్రి సంబురాలు ఘనంగా జరిగాయి. బంజారాహిల్స్‌లోని అజారుద్దీన్ నివాసంలో జరిగిన జన్మదిన వేడుకల్లో రహ్మత్‌నగర్, వెంగళరావునగర్ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని అజారుద్దీన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా క్రికెట్ టీంకు క్యాప్టెన్‌గా భారతదేశానికి ఆయన అందించిన సేవలను గుర్తు చేస్తు వెంగళరావు డివిజన్ యూత్ విభాగం ఉపాధ్యక్ష్యులు అజ్జు, జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూత్ ప్రెసిడెంట్ కాలిద్, శ్రీనివాస్ గౌడ్, సయ్యద్ నహీం రూపొందించిన బహుమతి అజారుద్దీన్‌ను తీవ్రంగా ఆకట్టుకుంది. అనంతరం మంత్రి మాట్లాడుతూ తనపై చూపుతున్న ప్రేమాభిమానాలకు కృతజ్ఞతలు తెలియజేస్తు క్రికెట్ ఆటలో దేశ గౌరవాన్ని నిలబెట్టిన సందర్భాన్ని గుర్తు చేశారు. చేసిన సేవను గుర్తించి కాంగ్రెస్ పార్టీ పెద్దలు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రిగా గౌరవించి నాబాధ్యతను పెంచారు. మైనారిటీల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తునట్లు స్పష్టం చేశారు.

## కార్యకర్తలను పరామర్శించిన నర్సారెడ్డి భూపతి రెడ్డి



దుండిగల్ మేజర్ న్యూస్ : సోమవారం ప్రచారం ముగిం చుకొని కార్యాలయం బయట విశ్రాంతి తీసుకుంటున్న కార్యకర్త లను సమీపంలోని ప్రభుత్వ కార్యాలయానికి వచ్చిన ఓ వ్యక్తి హ్యాండ్ బ్రేక్ వేయకుండా పార్క్ చేసిన కారు ప్రమాదవశాత్తు ఢీకొట్టింది. ఈ ఘటనలో నలు గురు మహిళా కార్యకర్తలకు గా యాలు కాగా, వారిని హుటా హుటిన ఆసుపత్రికి తరలించారు. గాయాలపాలైన మహిళా కార్యకర్తలను మాజీ టిపీసీసీ ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, మాజీ ఎంపీ రంజిత్ రెడ్డితో కలిసి ఆసుపత్రిలో పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య గాయాలైన కార్యకర్తలకు ధైర్యం చెప్పి, వారికి అవసరమైన ఆర్థిక సహాయం, వైద్య సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. అలాగే ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడి మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు.



# కాలనీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలి : పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని రిక్షా పుల్లర్స్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు తో కలిసి శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ, కాలనీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని, అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తన పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. కాలనీ సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు, నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి నాయి, నేనీ చంద్రకాంత్ రావు, రిక్షా పుల్లర్స్ కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్ లింగయ్య, జనరల్ సెక్రటరీ దొరపల్లి పర్శరాములు, ట్రెజరర్ యాదగిరి, అలాగే నాయకులు చిరుమర్తి రాజు, దుర్గ, రాదబాయి, రవి, కాలనీ వాసులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సన్మానం!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : స్వర ఝరి భువన భాస్కర సంగీ త సాహిత్య సేవా సమితి 109వ కార్యక్రమం ఈటీవీ పాడుతా తీయగా వాయిద్య సహకారుల సహకారంతో ఒక వినూత్నమైన భక్తి సినీ సంగీత విభావరి కార్యక్రమం నిర్వహించారు అందులో భాగం గా శ్రీ కొండపల్లి భార్గవ్ రామ్ గారికి కవి గాయకరత్న శ్రీమతి శ్రీలత గారు ప్రముఖ సంగీత గురువు మరియు జడ్పీహెచ్ ప్రిన్సిపల్ గా వ్యవహరిస్తున్న వారికి గౌరవ నంది అవార్డు మరియు శ్రీమతి అనురాధ గారు రచయిత వారికి గౌరవ నంది అవార్డ ప్రధాన ఉత్సవం ఈ కార్యక్రమంలో జరిగింది మరియు ఈ కార్యక్రమంలో పాల్గొన్న గాయని గాయకులకు గుర్తింపు సర్టిఫికెట్ అందజేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీమతి పివిపి అంజనీ కుమారి హైకోర్టు సూపర్నెంట్ గారు హాజరయ్యి వారందరినీ అభినందించారు ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో ఈ స్వరఝరి భువన భాస్కర సంగీత సాహిత్య సేవా సమితిలో జరగాలి అని ఆకాంక్షించారు.

# 9 కోట్ల 80 లక్షలతో చేపట్టే అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## ▶▶ నూతన కాలనీలకు సైతం అభివృద్ధి నిధులు ▶▶ కార్పొరేటర్ భాను సుజాత నాయక్

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :హస్తినాపురం డివిజన్ అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలు మంజూరు చేయించి అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ అన్నారు. డివిజన్లో 9. కోట్ల70 లక్షలతో సిసి రోడ్లు ,బిటి రోడ్లు, పార్కులకు మెష్ ,డ్రైనేజీ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. అట్టి పనులకు సోమవారం ఆయా కాలనీల వాసులతో కలిసి శంకుస్థాపన చేశారు. 5.5 కోట్లతో టి కే ఆర్ కాలేజ్ రోడ్డు నుండి సాగర్ ఎంక్లేవ్ కాలనీ వరకు, షిరిడి సాయి కాలనీ జెడ్పీ రోడ్డు నుంచి సాగర్ రోడ్డు వరకు హస్తినాపురం సౌత్ కాలనీలో ఫుట్పాత్ నిర్మాణం నిధులు మంజూరైనట్లు తెలిపారు మూడు కోట్ల తో విశ్వేశ్వరయ్య ఇంజనీరింగ్ కాలనీలో సిసి రోడ్ల నిర్మాణం, 90 లక్షలతో నార్త్ ఎక్స్టెన్షన్ కాలనీలో సిసి రోడ్డు కమ్యూనిటీ హాల్ చుట్టూ ప్రహరీ కోసం నిధులు మంజూరైనట్లు తెలిపారు. అదేవిధంగా సాగర్ ఎన్క్లేవ్ లో సిసి రోడ్లు పార్కు అభివృద్ధికి 30లక్షల వాటన్నిటిని త్వరితగతిన పూర్తి చేయాలని పూర్తి చేయాలని కాంట్రాక్టర్ను అధికారాలను ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత గత రెండు సంవత్సరాలుగా హస్తినాపురం డివిజన్ కు కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేయించి పనులను చేపడుతున్నట్లు తెలిపారు. ఏ ప్రజా ప్రతినిధులు చేయని విధంగా నిధులు మంజూరు చేయించినట్లు



తెలిపారు.నూతనంగా ఏర్పడిన కాలనీలో సైతం మౌలిక సదుపాయాల కల్పనకు అనేక నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వేశ్వరయ్య ఇంజనీర్స్ కాలనీ ప్రెసిడెంట్ మంకాల శేఖర్ రెడ్డి, అమర్నాథ్ యాదవ్, వందనపురి కాలనీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు చండీశ్వర్, నల్లవెల్లి మనోహర్ రెడ్డి, సాగర్ ఎంక్లేవ్ రాములు నాయక్, మైపాల్ రెడ్డి, సత్యం చారి, హస్తినాపురం నార్త్ ఎక్స్టెన్షన్ శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్ యాదవ్, నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, నరసింహ, సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మహా బోధి ఫ్రీ స్కూల్, వెస్ట్ సాయి నగర్ మూడవ వార్షికోత్సవం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : మహా బోధి ఫ్రీ స్కూల్, వెస్ట్ సాయి నగర్ ఆల్విన్ కాలనీ, మూడవ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమం వివేకానంద నగర్, వివేకానంద అపార్ట్మెంట్స్ కమ్యూనిటీ హాల్ లో జరిగింది. స్కూల్ డైరెక్టర్ గుందడి రవీందర్ కుమార్ ప్రిన్సిపల్ లావణ్య ఆధ్వర్యంలో కార్యక్రమం నడిచింది. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి వెస్ట్ సాయి నగర్ అధ్యక్షులు జి. ప్రభాకర్, ఫౌండర్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు దశమంతరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా జె. పురేందర్ రెడ్డి మాట్లాడుతూ, స్కూల్ చిన్నారులకు విద్యాభ్యాసం, ఆటపాటలు క్రీడల ద్వారా ఉత్సాహంగా ఉండే వాతావరణాన్ని సృష్టిస్తున్నదని, టీచర్లు పిల్లలను ఎంతో జాగ్రత్తగా చూసుకుంటున్నారని ప్రశంసించారు. ముఖ్యంగా, ఫ్రీ స్కూల్ యొక్క పటిష్టమైన ఫౌండేషన్ వల్ల పిల్లలకు మంచి గుణనిల్వను అందిస్తున్నారని, స్కూల్ యజమాన్యం, టీచర్లు మరియు చిన్నారుల తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. డైరెక్టర్ గుందడి రవీందర్ కుమార్ మాట్లాడుతూ, "మేము పిల్లలను కంటికి రెప్పలా కాపాడుతూ, విద్యతో పాటు ఆటపాటల ద్వారా మానసికంగా ఉత్సాహంగా ఉండే వాతావరణాన్ని సృష్టిస్తున్నాము. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు." అని అన్నారు.

# తెలంగాణ ప్రభుత్వ టీడీఆర్ పాలసీ దుర్మార్గం

**- గృహ కొనుగోలుదారులపై మోయలేని భారం - ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎం. జావేద్ లతీఫ్ డిమాండ్**



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తమ రాజకీయ లబ్ది కోసం తీసుకువచ్చిన తెలంగాణ ప్రభుత్వ బదిలీ చేయగల అభివృద్ధి హక్కుల (టీడీఆర్) పాలసీ దుర్మార్గం అని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎం. జావేద్ లతీఫ్ ఆగ్రహం వ్యక్తం చేసారు. హైద రాబాద్, ఏ.ఐ.ఎఫ్.బి రాష్ట్ర కార్యాలయం నుండి విడుదల చేసిన ఒక ప్రకటనలో బిల్డర్లు, డెవల పర్లు, సామాన్య గృహ కొనుగోలుదారులకు అనవ సరమైన ఇబ్బందులను సృష్టించిన టీడీఆర్ పాలసీ మొత్తం మానిప్యులేషన్‌తో కూడుకున్నదని, దీనిని తీవ్రంగా వ్యతరేకిస్తున్నామని తెలిపారు. ఈ విధానం ప్రకారం 10 అంతస్తుల కంటే ఎక్కువ ఎత్తులో ఉన్న నివాస భవనాల బిల్డర్లు 10వ అంతస్తు పైన ఉన్న బిల్ట్-అప్ ఏరియాలో 10%కి సమానమైన టిడిఆర్ ను కొనుగోలు చేయాలన్న నిబంధన, బిల్డర్ల, డెవలపర్ల భారాన్ని పెంచుతుందని, మరియు మధ్యతరగతి గృహ కొనుగోలుదారులపై ధరల పెరుగుదల మోయలేని భారంగా మారుతుందని అన్నారు. ప్రభుత్వ ప్రాజెక్టుల కోసం భూమిని అప్పగించే భూ యజమానులకు కొత్త టిడిఆర్ సర్టిఫికెట్లు జారీ చేయడాన్ని ప్రభుత్వం నిలిపివేయడం వల్ల, టిడిఆర్ ట్రేడింగ్ ధరలు ముఖ విలువలో 2225% నుండి 5560% వరకు పెరిగాయని, ఇది రియల్ ఎస్టేట్ రంగాన్ని కుంగదీసిందని చెప్పారు. రోడ్లు మరియు నీటి వనరుల వంటి మౌలిక సదుపాయాల కోసం అప్పగించిన భూమికి న్యాయమైన పరిహారంగా ఉద్దేశించిన టిడిఆర్ సర్టిఫికెట్లు సామాన్య ప్రజలకు వ్యతిరేకంగా ఆయుధంగా మారుతున్నాయని, సరస్సులు మరియు నాలాల సమీపంలోని ప్రాం తాలకు పరిహారాన్ని 200400%కి పెంచడం సాను కూలమన్నారు. ఉన్నత వర్గాలకు అనుకూలంగా ఉండే విధానాలకు రాష్ట్ర ప్రభుత్వం విడి, బిల్డర్ల ఖర్చు పెరుగుదల నుండి గృహ కొను గోలు దారులను రక్షించడానికి తప్పనిసరిగా పారదర్శక విధానాన్ని అమలు చేయాలనీ, హోర్డింగ్ మరియు కార్టెల్ కార్యకలాపాలపై పారదర్శక దర్యాప్తు చేయాలనీ, టిడిఆర్ జారీలను వెంటనే పునః ప్రారం భించాలని ఎం. జావేద్ లతీఫ్ డిమాండ్ చేసారు.

# గణితంలో ఆర్.సుహాసినికి పీహెచ్‌డీ

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి :గణితంలో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పీహెచ్.డీ)ని విజయవంతంగా పూర్తిచేసిన డాక్టర్ ఆర్. సుహాసినిని హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం అభినందించింది. 'నానోపార్టికల్స్ తో కూడిన సాగే షీటుపై మాగ్నెటో హైడ్రోడైనమిక్ (ఎంహెచ్ డీ) మైక్రోపోలార్ ద్రవ ప్రవాహం పై ఒక సంఖ్యా అధ్యయనం' అనే శీర్షికతో ఆమె పరిశోధన చేసినట్టు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. ఇది న్యూటోనియన్ కాని ద్రవ గతిశాస్త్రం, వేడి, ద్రవ్యరాశి బదిలీ దృగ్విషయాల అధ్యయనానికి గణనీయమైన తోడ్పాటును అందిస్తుందన్నారు. ఈ పరిశోధన గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్, పరిశోధన పర్యవేక్షకుడు డాక్టర్ ఆర్. శ్రీనివాస రాజు మార్గదర్శనంలో నిర్వహించినట్టు తెలియజేశారు. ఈ అధ్యయనం మాగ్నెటో-మైక్రోపోలార్ నానోఫ్లూయిడ్ ప్రవాహంపై వివిధ భౌతిక పారామితుల ప్రభావాలను విశ్లేషించడానికి అధునాతన సంఖ్యా పద్ధతులను ఉపయోగించిందని, ధృవీకరించిన ఫలితాలు ఇప్పటికే అందుబాటులో ఉన్న సాహిత్యంతో దగ్గరగా ఉన్నాయన్నారు. డాక్టర్ సుహాసిని విజయవంతంగా డాక్టరేట్ డిగ్రీకి అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, ఇతర అధ్యాపకులు తదితరులు ఆమెను అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.





కరీంనగర్ లో 9 వ వార్డు బీజేపీ అభ్యర్థి బండారి గాయత్రి దేవి తన సహచరులతో ప్రచారం చేస్తూనే ఓటర్లను కలుస్తూ ఉన్నారు. ఆమె మాట్లాడుతూ ఓటర్లు మేధావులు అని వారు తనకే ఓటు వేసి ధర్మాన్ని రక్షిస్తారు అని పేర్కొన్నారు..ఆమె వెంట కార్యకర్తలు రమ్య, సరిత, లావణ్య, అంజలి, సురేష్, శ్రీనివాస్, నవీన్, రాజి రెడ్డి, మల్లికార్జున్,మంగా రెడ్డి, సులోచన, మమత మొదలగు వారు ఈ ర్యాలీ లో ఉన్నారు. :ముషీరాబాద్ మేజర్ న్యూస్

# కరువుభత్యంతో కూడిన కనీస ఈపీఎస్ పెన్షన్ రూ.9,000 చెల్లించాలి

## • కూకట్‌పల్లిలో ఈపీఎస్ పెన్షనర్ల భారీ ధర్నా • కేంద్ర ప్రభుత్వంపై గళమెత్తిన పెన్షనర్లు




బాలానగర్ మేజర్ న్యూస్: కరువుభత్యంతో కూడిన కనీస ఈపీఎస్ పెన్షన్‌ను రూ.9,000కు పెంచాలని డిమాండ్ చేస్తూ గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఈపీఎస్ పెన్షనర్లు సోమవారం భారీ స్థాయిలో ఉద్యమించారు. అఖిల భారత ఈపీఎస్ పెన్షనర్ల సంఘాల ఐక్య వేదిక, ఎంప్లాయిస్ పెన్షన్ (1995) సంఘాల సమన్వయ సమితి పిలుపు మేరకు, తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టాప్రా) మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కూకట్‌పల్లిలోని సహాయ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ కార్యాలయం ఎదుట పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పెన్షనర్లు నినాదాలతో ర్యాలీ నిర్వహించి, అనంతరం ధర్నాకు దిగారు. కనీస ఈపీఎస్ పెన్షన్‌ను రూ.9,000కు పెంచాలని, పెన్షన్‌పై కరువుభత్యం చెల్లించాలని, పెన్షనర్లకు ఉచిత వైద్య సేవలు అందించాలని, రేషన్ దుకాణాల్లో సరసమైన ధరలకు నిత్యావసరాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రయాణాల్లో రాయితీలు కల్పించాలని, పెన్షనర్ లేదా జీవిత భాగస్వామి మరణిస్తే అంత్యక్రియల ఖర్చులకు రూ.5,000 అందించాలని, అర్హులందరికీ హైయర్ పెన్షన్ అమలు చేయాలని కోరారు. 2014లో ఈపీఎస్ చట్టంలో చేర్చిన 609 వంటి అన్యాయ నిబంధనలను రద్దు చేయాలని, ప్రభుత్వ గ్యారంటీ లేకుండా పెన్షనర్ల నిధులను ప్రైవేట్ సంస్థల్లో పెట్టుబడి పెట్టవద్దని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టాప్రా రాష్ట్ర అధ్యక్షుడు పి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ, ప్రావిడెంట్ ఫండ్ సంస్థ వద్ద పెన్షనర్ల సొమ్ము రూ.10 లక్షల కోట్లకు పైగా ఉందని తెలిపారు. వాటిపై ఏటా సుమారు రూ.60 వేల కోట్ల వడ్డీ ఆదాయం వస్తున్నా, అందులో కేవలం రూ.27 వేల కోట్లు మాత్రమే పెన్షన్ల రూపంలో చెల్లిస్తున్నారని విమర్శించారు. మిగిలిన నిధులను ప్రమాదకరమైన షేర్ మార్కెట్‌లో పెట్టుబడులుగా పెట్టడం అన్యాయమని పేర్కొన్నారు. ఆ వడ్డీ మొత్తాన్ని పెన్షనర్లకు పంపిణీ చేస్తే ప్రతి పెన్షనర్‌కు నెలకు రూ.5,000 వరకు అదనంగా లభిస్తుందని తెలిపారు. అనంతరం మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా గౌరవాధ్యక్షుడు వి. చెన్నకేశవులు, అధ్యక్షుడు టి. బాలగంగాధరరావు, ప్రధాన కార్యదర్శి టి. నిరంజన్ మాట్లాడుతూ, ప్రస్తుతం నైపుణ్యం లేని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగికే రూ.18,000 కనీస వేతనం లభిస్తున్నందున, దానిలో కనీసం సగం అయిన రూ.9,000ను ఈపీఎస్ పెన్షన్‌గా నిర్ణయించి, దానిపై కరువుభత్యం చెల్లించాల్సిందేనని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో కూకట్‌పల్లి టాప్రా ఏరియా కమిటీ కార్యదర్శి కె. శంకర్ రావు, కె.ఎల్. రెడ్డి, బాచుపల్లి టాప్రా అధ్యక్ష, కార్యదర్శులు వెంకటరాజం, అక్బర్ అలీ ఖాన్, మల్కాజిగిరి టాప్రా కార్యదర్శి టి.ఆర్. విజయ్ కుమార్, సుందర్ రాజ్, ఆల్వాల్ టాప్రా కోశాధికారి సాన సురేందర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం టాప్రా నాయకులు ప్రావిడెంట్ ఫండ్ ప్రాంతీయ ఉప కమిషనర్‌ను కలిసి, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర ఉపాధి--కార్మిక శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయలకు ఈపీఎస్ పెన్షనర్ల డిమాండ్లను తక్షణమే నెరవేర్చాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డి. మురళీమోహన్, దాస్ గుప్తా, సూర్యప్రకాష్, సాంబశివరావు, రామ్ లక్ష్మీ రెడ్డి, ఎం.వి. నాగభూషణం, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పలు కాలనీలలో అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు

## అభివృద్ధి - సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తా : కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో అభివృద్ధి పనులకు కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి శంఖుస్థాపన చేశారు. పంచాయితీ రాజ్ టీచర్స్ కాలనీలో 25 లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్లు నిర్మాణం, బిఎన్‌రెడ్డినగర్ కాలనీలో 21.30 లక్షల రూపాయలతో సిసి రోడ్ల నిర్మాణం, వర్షపు నీటి పైప్ లైన్ కోసం 53 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ అభివృద్ధి కోసం పలు కాలనీలలో వర్షపు నీటి పైప్‌లైన్, సిసిరోడ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. త్వరలోనే పనులు ప్రారంభం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు విష్ణువర్ధన్‌రావు, పవన్‌రెడ్డి, శ్రీధర్‌రావు, ప్రభాకర్‌యాదవ్ బిఎన్‌రెడ్డినగర్ కాలనీ అధ్యక్షులు పురుషోత్తమ్‌రెడ్డి, ధన్‌రాజ్, రాములు, నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎం.ఆర్.ఐ.ఈ.టిలో ప్రారంభమైన ఇండస్ట్రీ రెడీ ఫుల్ స్టాక్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం

దుండిగల్ మేజర్ న్యూస్ : మల్లారెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో సోమవారం ఇండస్ట్రీ రెడీ ట్రైనింగ్ ప్రోగ్రాం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. టెక్ సైన్ సొల్యూషన్స్ సహకారంతో నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక శిక్షణా కార్యక్రమంలో జావా ఫుల్ స్టాక్, మెర్న్ స్టాక్ టెక్నాలజీలపై శిక్షణతో పాటు విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పించనున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్‌తో పాటు టెక్ సైన్ సొల్యూషన్స్ సీఈఓ డా. శ్రావణ్ కుమార్ రామడుగు మాట్లాడుతూ ప్రస్తుత ఐటీ రంగ అవసరాలకు అనుగుణంగా ఈ ప్రోగ్రాం రూపొందించబడిందని తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులకు గ్యారంటీడ్ ఇంటర్న్‌షిప్ అవకాశాలు అందించనున్నట్లు వెల్లడించారు. ఈ శిక్షణ విద్యార్థుల కెరీర్‌కు బలమైన పునాది అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ ఆఫీసర్ డా. కె.






హనుమాజీ, డా. రెహమాన్ మహమ్మద్, హెచ్.ఓ.డీలు రాజేష్ కుమార్, భవాని, శ్రీనివాస్, రాము తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మధిర అభివృద్ధికి బీజేపీకి ఓటు... బలమైన నాయకత్వానికి మద్దతు ఇవ్వాలి : గురు ప్రసాద్

## మధిర--వైరా మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో కూకట్ పల్లి బీజేపీ నేతల విస్తృత ప్రచారం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : మధిర అభివృద్ధికి బీజేపీకి ఓటు వేయాలని, బలమైన నాయకత్వానికి మద్దతు ఇవ్వాలని నాయకులు ప్రజలను బీజేపీ మెదక్--మల్కాజ్‌గిరి అర్బన్ స్వచ్ఛ్ భారత్ కన్వీనర్, బీజేపీ కెపిహెచ్బి డివిజన్ కన్వీనర్ గురు ప్రసాద్ కోరారు. బీజేపీ తెలంగాణ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవ రావు ఆదేశానుసారం, మధిర మరియు వైరా మున్సిపాలిటీల పరిధిలో ఎన్నికల ప్రచార కార్యక్రమం శుక్రవారం ఉత్సాహంగా కొనసాగింది. ఈ ప్రచారంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ, బీజేపీ పాలనలో అమలైన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా గురు ప్రసాద్ మాట్లాడుతూ , మధిర పట్టణ అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా బీజేపీ పనిచేస్తోందని తెలిపారు. ప్రచారంలో ప్రజల నుంచి లభిస్తున్న విశేష స్పందన బీజేపీపై ఉన్న నమ్మకానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తో పాటు సీనియర్ నాయకులు భవిరిశెట్టి కోటేశ్వరరావు, పోలూరి మహేష్, పాలేపు రాము, అనీల్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 'ఉర్సు ఉత్సవాలు' 25







మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వెనుక భాగంలో గల "హజ్రత్ సయ్యద్ హబీబుద్దీన్ క్రిస్టి రెహమతుల్లాలే దర్గా" లో ఉర్సు ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవానికి మత గురువులు సయ్యద్ పాషా ఖాద్రీ నిజాంషా ఖాద్రీ హాజరైనారు. ఈ సందర్భంగా దర్గా కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు, 'గంధం' సమర్పణ తదితర కార్యక్రమాలు జరిగాయి. భక్తులు దర్గాలో 'చాదర్' సమర్పించారు. సోమవారం చిరాగ్(దీపం) కార్యక్రమం నిర్వహించారు. రెండు రోజుల పాటు భక్తులకు, పేదలకు పెద్ద ఎత్తున అన్న దానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్గా ప్రెసిడెంట్ ఎంఏ ఖుద్దుస్, జనరల్ సెక్రటరీ ఎండీ సాధిక్, కోశాధికారి ఎండీ మోయిన్, ఎండి అహ్మద్ ఖాద్రీ, అఫ్జల్, ఎండి సుభాన్ ఖాద్రీ తదితరులు పాల్గొన్నారు

# అనాథ పిల్లలకు అల్పాహారం వితరణ

## సమాజ సేవ ప్రతి ఒక్కరి బాధ్యత : కపిల్ కుమార్ అగర్వాల్




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసమాజ హితం కోరుతు ప్రతి ఒక్కరు సేవా కార్ర్యక్రమాలలో పాల్గొనాల్సిన అవసరం ఉందని, సేవా కార్యక్రమాలతో మానసిక, శారీరర ప్రశాంతత చేకూరుతుందని కృష్ణ గోపాల్ సేవా సమితి అధ్యక్షుడు కపిల్ కుమార్ అగర్వాల్ ఆకాంక్షించారు. కృష్ణ గోపాల్ సేవా సమితి కార్యదర్శి కుమారుడి పుట్టిన రోజును పురస్కరించుకొని సోమవారం అనాథ విధ్యార్దులకు అల్పాహారం వితరణ కార్యక్రమం చేపట్టారు. అనాథ పిల్లలకు ఒక పూట బోజనం అందించడం కంటే గొప్ప ఆశీర్వాదం ఏముంటుందన్నారు. సమాజంలోని ప్రతి ఒకకరు తమకు చేతనైనంతలో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఈ సందర్భంగా కపిల్ కుమార్ అగర్వాల్ తెలిపారు.

# మూడు చింతలపల్లి మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నేతలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : మూడు చింతలపల్లి మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా, వార్డు నంబర్--2 పరిధిలోని నారాయణపూర్, పోతారం గ్రామాల్లో నిర్వహించిన గ్రామ పెద్దల సమావేశాల్లో కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు డాక్టర్ పి. నాగిరెడ్డి, భరత్ నగర్ కాలనీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిల్ల వెంకటేశ్ యాదవ్‌తో పాటు ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన మాజీ కార్పొరేటర్ పద్మారెడ్డి, రాంరెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యలు, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ లక్ష్యాలను గ్రామ పెద్దలకు వివరించారు

# హాస్టల్ మాఫియా రాజ్యం!

**- లైసెన్సులు లేవు భద్రత లేదు - కూకట్ పల్లిలో అక్రమ వసతి దందా**



కూకట్ పల్లి మేజర్ న్యూస్: నగరంలోని ప్రధాన వాణిజ్య, విద్యా కేంద్రంగా మారిన కూకట్‌పల్లిలో ప్రైవేట్ హాస్టళ్ల వ్యాపారం నియంత్రణ లేకుండా విస్తరిస్తోంది. అనుమతులు, లైసెన్సులు లేకుండానే భవనాలను అద్దెకు తీసుకుని హాస్టళ్లుగా మార్చి, వేల రూపాయలు ఫీజులుగా వసూలు చేస్తూ కనీస వసతులు కూడా కల్పించకుండా నిర్వహిస్తున్నారన్న ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. కూకట్ పల్లి జోన్ వ్యాప్తంగా కోచింగ్ సెంటర్లు, సాఫ్ట్‌వేర్ కంపెనీలు, విద్యాసంస్థలు అధికంగా ఉండటంతో వసతి అవసరం పెరిగింది. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని కొందరు యాజమాన్యాలు లాభార్జనే లక్ష్యంగా ప్రైవేట్ హాస్టళ్లను పుట్టగొడుగుల్లా ఏర్పాటు చేస్తున్నారు. అయితే వీటిలో చాలా హాస్టళ్లు జీహెచ్ఎంసీ, ఫుడ్ సేఫ్టీ, ఫైర్ డిపార్ట్‌మెంట్ అనుమతులు లేకుండానే నడుస్తున్నట్లు తెలుస్తోంది.

వేల రూపాయలు ఫీజులుగా వసూలు చేస్తున్నప్పటికీ, హాస్టళ్లలో అందుతున్న ఆహారం నాసిరకంగా ఉందని నివాసితులు వాపోతున్నారు. గతంలో పలుమార్లు గడువు ముగిసిన ఆహార పదార్థాలు, కుళ్లిపోయిన కూరగాయలను వంటల్లో వినియోగించిన ఘటనలు వెలుగులోకి వచ్చాయి. వంటగదుల్లో పరిశుభ్రత లేకపోవడం, బల్లులుబొద్దింకలు తిరగడం వంటి పరిస్థితులు సాధారణంగా మారినట్లు సమాచారం. అదే విధంగా భద్రతా ప్రమాణాల విషయంలోనూ తీవ్ర నిర్లక్ష్యం కనిపిస్తోంది. చాలా హాస్టళ్లలో ఫైర్ సేఫ్టీ పరికరాలు, ఎమర్జెన్సీ ఎగ్జిట్‌లు లేవు. ప్రమాదం సంభవించినా ప్రాణాలు కాపాడుకునే ఏర్పాట్లు లేకపోవడం యువత జీవితాలను ప్రమాదంలోకి నెట్టుతోంది. గతంలో టాస్క్‌ఫోర్స్, ఫుడ్ సేఫ్టీ అధికారులు నిర్వహించిన తనిఖీల్లో పలు హాస్టళ్లకు నోటీసులు జారీ చేసినప్పటికీ, ఆ తర్వాత పర్యవేక్షణ లేకపోవడంతో పరిస్థితి మళ్లీ యథావిధిగా మారినట్లు తెలుస్తోంది. నోటీసులు కేవలం కాగితాలకే పరిమితమవుతున్నాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

నిబంధనలు పాటించని అక్రమ ప్రైవేట్ హాస్టళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, లైసెన్సులు లేని హాస్టళ్లను వెంటనే మూసివేయాలని స్థానికులు, హాస్టళ్లలో నివసిస్తున్న యువత డిమాండ్ చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం కొనసాగితే పెద్ద ప్రమాదాలు తప్పవని హెచ్చరిస్తున్నారు.

# బాలాజీ నగర్‌లో డ్రైనేజ్ సమస్యకు తక్షణ పరిష్కారం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : బాలాజీ నగర్ కాలనీలోని శ్రీ సంజీవని హనుమాన్ మందిరం సమీపంలో గత రెండు రోజులుగా డ్రైనేజ్ పొంగిపొర్లి భక్తులు, కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దుర్వాసనతో పాటు పరిసర ప్రాంతాల్లో అసౌకర్య పరిస్థితులు నెలకొన్నాయి. ఈ విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జిట్టా సునీల్ కుమార్ యాదవ్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం సంబంధిత మున్సిపల్ అధికారులతో సంప్రదించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అధికారుల వేగవంతమైన స్పందనతో డ్రైనేజ్ సమస్యను వెంటనే పరిష్కరించారు. సమస్య త్వరగా పరిష్కారం కావడంతో కాలనీవాసులు, భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తూ నాయకుడికి, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# సీసీ రోడ్లను ప్రారంభించిన కార్పొరేటర్ ధర్పల్లి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :ఎల్బీ నగర్ నియోజకవర్గం, లింగోజిగూడ డివిజన్ పరిధిలోని మణిపూరి కాలనీలో 34.80 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్ల పనులు పూర్తయ్యాయి. సీసీ రోడ్లను కాలనీ సభ్యులతో కలిసి లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ధర్పల్లి మాట్లాడుతూ రోడ్లపై చెత్త వేయకుండా, మురుగు నీరు లేదా ఇతర నీటిని రోడ్లపై వదలకుండా సహకరించాలని, అభివృద్ధి పనులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిదీ అని తెలిపారు. కాలనీ అభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు రాఘవ రెడ్డి, సతీష్, గౌడ్, రాజు, వాసుదేవ రెడ్డి, మణిక్ ప్రభు, చంద్రశేఖర్, జైపాల్ రెడ్డి, ఆనంద్, కృష్ణా రెడ్డి, బజరంగ్, ప్రవీణ్ రెడ్డి పాల్గొన్నారు.

# మోసగించిన బిల్డర్‌పై లేబర్ డిపార్ట్‌మెంట్ చర్యలు తీసుకోవాలి




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : పనిచేయించుకొని డబ్బులు ఇవ్వని బిల్డర్ పై లేబర్ డిపార్ట్మెంట్, పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలంగాణ పౌర హక్కుల ప్రజా సంఘం ప్రధాన కార్యదర్శి జయ వింధ్యాల డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం హైదర్గూడా ఎన్ఎస్ఎస్ భవనంలో బాధితులు మాయని రామస్వామి, అనూష, కార్మిక యూనియన్ నాయకులు మాసయ్యలతో కలిసి ఆమె మాట్లాడారు. మెహిదీపట్నం, విజయనగర్ కాలనీలో బిల్డర్ ఎండి ఫరూక్ సెల్లార్ పనులు చేయించుకొని దాదాపు రూ .30 లక్షలకు పైగా డబ్బులను మాయని రామస్వామి కి ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేయటం తగదన్నారు. ఇతనితో పాటు 26 మంది కూలీలు దాదాపు మూడు నెలలు ఎటువంటి కూలీ లేకుండా నిర్బంధంగా పనిచేయడం జరిగిందని చెప్పారు. బాధితుడు కూలి డబ్బులు అడిగితే చంపేస్తానని బిల్డర్ బెదిరింపులకు పాల్పడడం దుర్మార్గమన్నారు. ఇటీవల ఒక కూలీ సైతం డబ్బుల కోసం ఇల్లు గడవక ఆత్మహత్య ప్రయత్నం చేసినట్లుగా తెలిపారు. బాధితుడు కుటుంబ సభ్యుల మెడలోని బంగారం సైతం తాకట్టుపెట్టి సెల్లార్ పనులు చేసినట్లు వెల్లడించారు. కేవలం బిల్డర్ యంత్రాల డీజిల్ కు తప్ప ఒప్పుకున్నటువంటి రూ .30 లక్షల పైగా డబ్బుల్లో పైసా ఇవ్వలేదని చెప్పారు. ఇతనని బాండెడ్ లేబర్ యాక్ట్ కింద అరెస్టు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. లేబర్ అధికారులు, పోలీసులు కల్పించుకొని బాధితునికి న్యాయం చేయాలని కోరారు. ఈ విషయంలో అధికారులు కల్పించుకోకుంటే బాధిత కుటుంబం ఆత్మహత్య చేసుకునే అవకాశం ఉన్నట్లుగా చెప్పారు. మోసగించిన బిల్డర్ ను వెంటనే అరెస్టు చేసి, బాధితుడి కుటుంబాన్ని రక్షించాలని ఆమె పేర్కొన్నారు.

# విద్యుత్ శాఖ నిర్లక్ష్యమే కారణమా?



**ఆస్బెస్టాస్ కాలనీలో బాలుడికి కరెంట్ షాక్**

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్‌పల్లి డివిజన్, పాపిరెడ్డి నగర్ కాలనీ పరిధిలోని ఆస్బెస్టాస్ కాలనీలో చోటు చేసుకున్న విషాద ఘటన విద్యుత్ శాఖ నిర్లక్ష్యాన్ని మరోసారి వెలుగులోకి తెచ్చింది. పతంగితో ఆడుకుంటున్న బాలుడు, దారం తెగి సమీపంలోని ట్రాన్స్‌ఫార్మర్ వద్ద పడడంతో, పతంగిని తీసుకురావడానికి వెళ్లి కరెంట్ షాక్‌కు గురై తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు వెంటనే బాలుడిని ఆసుపత్రికి తరలించినప్పటికీ, బాలుడి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ ఘటనతో తల్లిదండ్రులు తీవ్ర మనోవేదనకు గురయ్యారు. అయితే, ఈ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద గతంలోనూ ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పటికీ, విద్యుత్ శాఖ అధికారులు ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. జనావాసాల మధ్య ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ ఫెన్సింగ్, హెచ్చరిక బోర్డులు, భద్రతా కవరింగ్ వంటి మౌలిక ఏర్పాట్లు చేయాల్సి ఉండగా, అవి లేకపోవడమే ఈ దుర్ఘటనకు కారణమని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ మేల్కొంటుందా? ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ట్రాన్స్‌ఫార్మర్‌ల చుట్టూ భద్రతా ఏర్పాట్లు చేయడం, పిల్లలు చేరుకోలేని విధంగా చర్యలు తీసుకోవడం అధికారుల బాధ్యత కాదా? ఒక బాలుడి ప్రాణాలే ప్రమాదంలో పడిన తరువాతైనా శాఖ స్పందిస్తుందా? అనే ప్రశ్నలు ప్రజల మనసుల్లో ఉత్పన్నమవుతున్నాయి. బాధిత బాలుడికి తక్షణ మెరుగైన చికిత్స అందించడంతో పాటు, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, అలాగే కాలనీలోని అన్ని ట్రాన్స్‌ఫార్మర్‌ల భద్రతపై సమగ్ర తనిఖీ నిర్వహించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## ఎన్‌హెచ్‌ఎం నాల్గవ తరగతి ఉద్యోగుల వేతనాలను పెంచాలి




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :నేషనల్ హెల్త్ మిషన్ లో కాంట్రాక్ట్ , ఔట్సోర్సింగ్ 4వ తరగతి ఉద్యోగులకు జీవో నెంబర్ 60 ప్రకారం రూ. 15,600 రావాల్సి ఉన్నప్పటికీ కేవలం రూ .10 వేలు మాత్రమే ఇస్తూ తీవ్ర అన్యాయం చేస్తుందని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం. నరసింహ విమర్శించారు. సోమవారం ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కోటీలోని ఎన్ హెచ్ ఎం డైరెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్రంలో దాదాపు 800 మంది నాలుగో తరగతి సిబ్బంది ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ కింద పనిచేస్తున్న, వీరికి కనీస వేతన చట్టం ప్రకారం వేతనాలు అమలు చేయాలని వారు కోరారు. పెండింగ్లో ఉన్న నవంబర్, డిసెంబర్ మరియు జనవరి వేతనాలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం వినతి పత్రాన్ని కమిషనర్ సర్వే సంగీత సత్యనారాయణ కు సమస్యలతో కూడిన వినతి అందజేసారు. కమిషనర్ చెప్పిన విధంగా 15 రోజుల్లోపు వేతనాలు వస్తాయని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా, జనగాం జిల్లా అధ్యక్షురాలు గంగరబోయిన జ్యోతి, దాడి మాధవరావు, జ్యోతి, లక్ష్మి దేవమ్మ, నాగమణి, మంగమ్మ, శైలజ, షాముల్, శ్రీనివాస్, కృష్ణ, వెంకటయ్య, పరశురాం, సాయిబాబా, రమేష్ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ ఆయిల్, డచెస్ క్లబ్ ఫ్యామిలీ ఫన్ ర్యాలీ




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: నగరంలోని సికింద్రాబాద్ క్లబ్‌లో ఇండియన్ ఆయిల్ – డచెస్ క్లబ్ ఫ్యామిలీ ఫన్ కార్ ర్యాలీ అత్యంత ఉత్సాహభరితమైన వాతావరణంలో ప్రారంభమైంది. ఇండియన్ ఆయిల్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ స్టేట్ హెడ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పీయూష్ మిట్టల్ ఈ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. సుమారు డెబ్బై కార్లతో ఉత్సాహంగా ఈ ర్యాలీ నగరం గుండా ప్రయాణిస్తూ అటు ఆహ్లాదాన్ని, ఇటు సాహసాన్ని మేళవించింది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, డచెస్ క్లబ్, సికింద్రాబాద్ క్లబ్ సంయుక్తంగా ఈ వేడుకను నిర్వహించాయి. ఈ ర్యాలీ సికింద్రాబాద్ క్లబ్‌లో ప్రారంభమైంది.

ఈ సందర్భంగా పీయూష్ మిట్టల్ మాట్లాడుతూ ఈ ఫ్యామిలీ ఫన్ కార్ ర్యాలీని నిర్వహించడంలో డచెస్ క్లబ్, సికింద్రాబాద్ క్లబ్‌తో ఇండియన్ ఆయిల్ కున్న భాగస్వామ్యాన్ని ఆయన అభినందించారు. కస్టమర్ల సంతృప్తిని దృష్టిలో ఉంచుకుని ఇండియన్ ఆయిల్ ప్రవేశపెట్టిన ఎక్సపీ95, ఎక్సపీ100, ఎక్స్ట్రాగ్రీన్ వంటి అత్యాధునిక ఇంధనాల గురించి వివరించారు. నగరంలో ఇలాంటి కార్ ర్యాలీలు చాలా తక్కువగా జరుగుతుంటాయన్నారు. ఈ పోటీలో గెలవాలంటే వేగం కంటే తెలివితేటలు ఎక్కువగా ఉపయోగించాలని తెలిపారు. ఇది టీమ్ వర్క్.. నగరాన్ని మరింత బాగా తెలుసుకోవడానికి ఒక గొప్ప అవకాశం అన్నారు. అన్ని రకాల ఇంజన్ సామర్థ్యం ఉన్న కార్లు, డీజిల్ కార్లు, ఎస్యూవీలకు ఈ పోటీలో పాల్గొనే అవకాశం కల్పించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ క్లబ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ కైలాస, సవేరా ఇండస్ట్రీస్ ఎండీ నీనా రెడ్డి, ఇండియన్ ఆయిల్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో...

# స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ చేసిన కార్పొరేటర్ రాజ్యలక్ష్మి

### విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి : కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి







మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : విద్యార్థులు చిన్ననాటి నుంచే విద్యతో పాటుగా క్రీడల పట్ల ఆసక్తి పెంచుకుని రాణించాలని వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్య లక్ష్మి ఆకాంక్షించారు. సోమవారం జీహెచ్ఎం సీ ద్వారా వచ్చిన స్పోర్ట్స్ ఐట మ్స్ ను వాజపేయి నగర్ లో ఉన్న మల్కా జిగిరి డిగ్రీ ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ క్యానం రాజ్య లక్ష్మిను కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అనంత రం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ తమకు స్పోర్ట్స్ కిట్ కావాలని గతంలో ఇక్కడి వచ్చినప్పుడు కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు తనను కోరారని తెలిపారు. వారికి ఇచ్చిన మాట ప్రకారం జీహెచ్ఎంసీ ద్వారా మంజూరైన వాలీ బాల్, నెట్, బ్యాట్స్, కాక్స్, క్యారమ్ బోర్డ్ లు , కాయిన్స్, ఫౌడర్,చెస్ బోర్డ్ లు తదితర 14 రకాలైన ఆటవస్తువులను కళాశాలకు అందజేసినట్లు ఆమె చెప్పారు. విద్యార్థులు బాగా చదువుకోవాలని, అలాగే విద్యతో పాటు క్రీడల్లోనూ వారు రాణించి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. క్రీడలతో శారీరక ధారుడ్యం పెరుగుతుందని, మానసిక ఉల్లా సంగా ఉంటారని ఆమె తెలిపారు. విద్యార్థు లు బాగా చదువుకుంటూ విద్యా క్రీడా రంగా లలో బాగా రాణించి తల్లిదండ్రులకు,వారు చదివిన కళాశాలకు మంచి పేరు తీసుకుని రావాలని కార్పొరేటర్ రాజ్యలక్ష్మి ఆకాంక్షి చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ప్రచారం



జీడిమెట్ల మేజర్ న్యూస్ : మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో గజ్వేల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా నియమితులైన మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులకు మద్దతుగా విస్తృత ప్రచారం నిర్వహించారు. సోమవారం ఎన్నికల చివరి రోజు సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని 4వ, 5వ, 13వ, 15వ, 16వ, 18వ, 19వ వార్డులలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు మహమ్మద్ షరీఫ్, సారిక శ్రీనివాస్ రెడ్డి, సంతోష్ సత్తయ్య, నక్క సంతోష్ రాములు, సత్యలక్ష్మి యాదగిరి, సయ్యద్ మతిన్, మున్వర్ ఆలీ తరఫున జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డితో కలిసి గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అలాగే ఆయా వార్డులలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో మౌలిక వసతుల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అట్టడుగు స్థాయికి చేరాలంటే రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి గజ్వేల్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో కారు జోరు...అయోమయంలో కాంగ్రెస్ పార్టీ

### 10వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి శ్రీలత యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
### ఉద్యమకారుల ఫోరం ప్రధాన కార్యదర్శి కూటికంటి వెంకటేష్‌గౌడ్



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః మున్సిపల్ ఎన్నికల వ్యూహంలో బీఆర్ఎస్ దూసుకుపోతుండగా, కాంగ్రెస్ పార్టీ అయోమయంలో ఉందని జవహర్‌నగర్ బీఆర్ఎస్ అధికార ప్రతినిధి, ఉద్యమకారుల ఫోరం ప్రధాన కార్యదర్శి కూటికంటి వెంకటేష్‌గౌడ్ అన్నారు. మేడ్చల్ జిల్లా బీఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి చామకూర మహేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఉద్యమకారుల ఫోరం ప్రధాన కార్యదర్శి కూటికంటి వెంకటేష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఎల్లంపేటలోని 10వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి శ్రీలత యాదవ్ తరుపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. ఈసందర్బంగా ఆయన మాట్లాలడుతూ... తెలంగాణ గాంధీ, మాజీ సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధిని , ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందిందన్నారు.కారు గుర్తుకు ఓటు వేస్తేనే మరింత అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి 10వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి శ్రీలత యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో బిసి సెల్ అధ్యక్షులు మూల సోమయ్యగౌడ్, ఉపాధ్యక్షులు పోలాస సాయికుమార్,డివిజన్ అధ్యక్షులు లింగోజి తదితరులు పాల్గోన్నారు.

### ఉచిత వైద్య సేవలు అభినందనీయం : ద్వారంపూడి నాగిరెడ్డి






కొంపల్లి మేజర్ న్యూస్ : ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం అభినందనీయమని డివిజన్ జనరల్ సెక్రెటరీ ద్వారంపూడి నాగిరెడ్డి అన్నారు. సోమవారం లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ క్యాపిటల్ ఆధ్వర్యంలో జీడిమెట్ల సుభాష్ నగర్ లో నందు ఉచిత వైద్య శిబిరంతో పాటు రక్తదాన శిబిరాన్ని కూడా నిర్వహించారు. ఈ శిబిరన్ని డివిజన్ జనరల్ సెక్రెటరీ ద్వారంపూడి నాగిరెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ శిబిరంలో క్యాన్సర్, గుండె, కంటి, గైనకాలజీ, దంత పరీక్షలు నిర్వహించారు. ఈ శరీరంలో 200 మందికి క్యాన్సర్ పరీక్షలు, వంద మందికి కంటి పరీక్షలు, వంద మందికి దంత పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత హెల్త్ క్యాంపును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే నేటి యువత స్వచ్ఛందంగా రక్తదానంలో పాల్గొని, ఆపదలో ఉన్నవారికి ప్రాణదాతలుగా నిలవడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ జాన్, లైన్ క్లబ్ హైదరాబాద్ క్యాపిటల్ ప్రతినిధులు రమాదేవి రెడ్డి, డాక్టర్ డి. వెంకయ్య, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల మధ్య ఉంటా సమస్యల పరిష్కారం కోసం పని చేస్తా

### ఆర్టీసి కాలనీలో సిసి రోడ్ల ప్రారంభోత్సవంలో కార్పొరేటర్ రాగుల



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఅభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమాలలో భాగంగా సోమవారం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి వనస్థలిపురం డివిజన్ పరిదిలోని ఆర్టీసి కాలనీలో 29 లక్షల రూపాయల నిధులతో ఏర్పాటు చేసిన సిసి రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నమ్మి గెలిపించిన ప్రజల సమస్యలు పరిష్కరించాల్సిన గురుతర బాధ్యత తనపై ఉందని, అందుకోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మధు యాష్కి గౌడ్ అండదండలతో వనస్థలిపురం డివిజన్‌ను అత్యధిక నిధులు తీసుకువచ్చి కాలనీలను అన్ని విధాలుగా అభివృద్ధి చేశానన్నారు. ప్రజల కోసం పని చేసేవారిని ఆశీర్వదించాలని కార్పొరేటర్ రాగుల కాలనీ వాసులను కోరారు. కార్యక్రమంలో ఆర్టీసి కాలనీ అధ్యక్షుడు ముకుంద్‌రాజ్, సెక్రటరీ పి. జైపాల్‌రెడ్డి, కోశాధికారి కె. ప్రశాంత్, మహ్మద్ మహమూద్ అలీ, శక్తినగర్ కాలనీ అధ్యక్షుడు అజయ్ కుమార్ యాదవ్, కిష్టయ్య, గంజి కృష్ణ, యాదవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# అభివృద్ధి- సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తా

## నాగార్జున కాలనీలో పైప్ లైన్ పనుల శంఖుస్థాపన సందర్భంగా కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ పరిధిలోని నాగార్జున కాలనీలో చేపట్టనున్న ట్రంక్ లైన్ పనులకు సోమవారం కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కాలనీ కమ్యూనిటీ హాల్‌లో కాలనీ వాసులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కార్పోరేటర్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధిగా అవకాశం కల్పించిన కాలనీల వాసులకు సేవ చేయాలన్న సంకల్పంతో కాలనీలలో ప్రజలకు కావాల్సిన అన్ని రకాల మౌళిక సదుపాయాలను కల్పిస్తున్నానన్నారు. ట్రంక్‌లైన్ పనులు పూర్తయితే డ్రైనేజీ సమస్యలు శాశ్వతంగా పరిష్కారం అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగార్జున కాలనీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు మేకల లక్ష్మన్, చంద్రశేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామకృష్ణారెడ్డి, కోశాధికారి ఎస్. వెంకటేష్, రమేష్, నర్సింహ్మారెడ్డి, బాలరాజ్‌గౌడ్, సాయికుమార్, హేమలత, హైదరాబాద్ మార్కెట్ కమిటి డైరెక్టర్ పాశం అశోక్‌గౌడ్, కర్మన్‌ఘాట్ ఆలయ కమిటి డైరెక్టర్ కంచర్ల కవిత, క్రిస్టియన్ కాలనీ అధ్యక్షుడు హరీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కనుల పండువగా ఐ.డి.పి.ఎస్ పాఠశాల రెండవ వార్షికోత్సవ వేడుక

## ఆకట్టుకున్న విధ్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురంలోని ఐ.డి.పి.ఎస్ పాఠశాల రెండవ వార్షికోత్సవ వేడుకలు కనుల పండువగా జరిగాయి. ఈ సందర్భంగా విధ్యార్ధులు చూపిన ప్రతిభ ప్రేక్షకులను మంత్రముగ్దులను చేసింది. ఈ వేడుకలో ప్రధాన ఆకర్షణగా విధ్యార్ధులు ప్రదర్శించిన ప్రహ్లాద నాటకం నిలిచింది. సంభాషణలు, హావభావాలు, వేషధారాణలతో పాటు, ఆధ్యాత్మిక భావాన్ని ప్రతిబింబిస్తూ విధ్యార్ధులు చేసిన నటన అందరిని ఆకట్టుకుంది. చిన్న వయస్సులోనే వారు చూపిన ఆత్మ విశ్వాసం ప్రశంసనీయం. జలియన్ వాలా బాగ్ ఘటనపై చేసిన ప్రదర్శన హైదయాలను కదిలించింది. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను విధ్యార్ధులు అధ్భుతమైన భావ వ్యక్తీకరణతో ప్రదర్శించారు. విధ్యార్ధుల నటనలో దేశ భక్తి స్పష్టంగా ప్రతిఫలించింది. పి.పి – 2 విధ్యార్ధులు ప్రదర్శించిన మామ్ అండ్ డ్యాడ్ పాట ప్రత్యేక ఆకర్షణగా నిలించింది. తల్లిదండ్రులపై ప్రేమను చిన్నారులు చూపిన ప్రేక్షకుల మనసులను తాకాయి. అదే విధంగా పాశ్చాత్య నృత్యాలు కూడా ఈ వేడుకకు ప్రతేక మెరుపు తెచ్చాయి. విధ్యార్ధుల గ్రేస్, శీరర భాష, స్టేజ్ ప్రెజెన్స్‌తో ప్రతి ప్రదర్శన మరింత రసవత్తరంగా మారింది. నిజంగా వారు షోను నెయిల్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సెయింట్ మేరీస్ విద్యా సంస్థల చైర్మన్ కె.వి.కె రావు పాల్గొని విధ్యార్ధుల ప్రతిభను ప్రశంసిస్తూ ప్రోత్సాహకరమైన విషయాలను తెలియజేశారు. కార్పోరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి మాట్లాడుతూ విధ్యార్ధులు చిన్నవయస్సులో కూడా చక్కటి ప్రతిభ కనబర్చడం అభినందనీయమని కొనియాడారు. ఐ.డి.పి.ఎస్ (ఇంటర్నేషనల్ డిల్లీ పబ్లిక్ స్కూల్ ) వ్యవస్థాపకులు డా. ఆకాష్, సహ వ్యవస్థాపకులు సాంబశివరావు, కార్యక్రమంలో పాల్గొని విధ్యార్ధులకు ప్రేరణాత్మక సందేశం అందించారు. ఐడిపిఎస్ పాఠశాల కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా విధ్యార్ధులను జీవితం కోసం తీర్చి దిద్దే విద్యను అందిస్తోందని ఈ వార్షికోత్సవం మరోసారి నిరూపించిందని పాఠశాల ప్రిన్సిపాల్, ఆధ్యాపక బృందం తెలిపారు. విద్య అనేది




మార్కుల కోసం మాత్రమే కాదు, వ్యక్తిత్వ వికాసం, విలువలు, ఆత్మ విశ్వాసం, నాయకత్వ లక్షణాల పెంపకమే లక్ష్యంగా సాగుతోందన్నారు.

# ప్రగతి నగర్‌లో కరెంటు షాక్‌కు గురైన బాలుడు... పరిస్థితి విషమం

## సుమిత్ర నగర్ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స



కూకట్‌పల్లి మేజర్ న్యూస్ : కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్‌లో ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో కరెంటు షాక్‌కు గురైన బాలుడు రాహుల్ ప్రస్తుతం సుమిత్ర నగర్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. బాలుడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఐదు నెలల క్రితం బతుకుతెరువు కోసం ప్రగతి నగర్‌కు వలస వచ్చి నివాసం ఉంటున్న ఈ కుటుంబం, బాలుడిని సమీపంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తోంది. ఈ క్రమంలో నిన్న పతంగి కోసం వెళ్తున్న సమయంలో ట్రాన్స్‌ఫార్మర్ వద్ద కరెంటు షాక్‌కు గురై రాహుల్ తీవ్రంగా గాయపడ్డాడు. ఆస్పత్రిలో చికిత్స కొనసాగుతుండగా, రెండు రోజులు గడిస్తే కానీ పరిస్థితిపై స్పష్టత రాదని వైద్యులు తెలిపినట్లు కుటుంబ సభ్యులు వాపోయారు. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నామని, కుటుంబ పోషణ కోసం తండ్రి రాపిడో డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్న సమయంలో ఈ విషాద ఘటన జరగడంతో కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొందని తెలిపారు. ప్రభుత్వం తమ గోడును ఆలకించి బాలుడికి మెరుగైన చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలని, అలాగే దాతలు ఎవరైనా ముందుకు వచ్చి సహాయం చేయాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

# తూప్రాన్ మున్సిపాలిటీ కాంగ్రెస్‌దే గెలుపు : టిపిసిసి అధ్యక్షుడు బండి రమేష్

కూకట్ పల్లి, మేజర్ న్యూస్: గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని తూప్రాన్ మున్సిపాలిటీ కి సంబంధించిన అభ్యర్థుల విజయం కొరకు అబ్జర్వర్ గా నియమింపబడ్డ టిపిసిసి ఉపాధ్యక్షులు , కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ విస్తృత ప్రచారం నిర్వహించారు. గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ నర్సిరెడ్డి తో పాటు కూన శ్రీశైలం గౌడ్ తో పాటు భారీ బైక్ ర్యాలీలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల కొరకు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి దినేష్ కుమార్, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు , కె.పి.హెచ్.బి.



కాలనీ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ గంధం రాజు, రమేష్ ముదిరాజ్ , సుంకన్న, అరవింద్ రెడ్డి , వినయ్ ముదిరాజ్, నితీష్ గౌడ్, మోతే పల్లి శివ, శివ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# గౌతంనగర్ డివిజన్ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేశా

## మేకల సునీతరాముయాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : గౌతంనగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నెహ్రూనగర్ సాయిబాబా ఆలయం వద్ద సుమారు రూ.21 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టిన భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను సోమవారం కార్పొరేటర్ మేకల సునీతరాముయాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భం గా కార్పొరేటర్ మాట్లాడుతూ గౌతంనగర్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పనకు తన శాయశక్తులా కృషి చేశానన్నారు. ఐదేళ్ల తన పదవీ కాలంలో గౌతంనగర్ డివిజన్ సమగ్రాభివృద్ధికి తన శాయశక్తులా కృషి చేశానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ దివ్య జ్యోతి, బిఆర్ఎస్ నాయకుడు మేకల రాముయాదవ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వరమే పరిష్కరించాలి

## డి.ఆర్.ఓ. వెంకటాచారి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజలు ప్రజావాణిలో అందజేసిన అర్జీలపై జిల్లా అధికారులు సత్వరమే స్పందించి సమస్యలను పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డి.ఆర్.ఓ. పాల్గొని నేరుగా ప్రజలనుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన దరఖాస్తులను పరిశీలించి,త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలనుంచి మొత్తం 466 అర్జీలను స్వీరికరించడం జరిగిందని డిఆర్‌ఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ పి.డి. ఆశోక్ చక్రవర్తి,సి.పి.ఓ. డా. సురేందర్,లా ఆఫీసర్ శ్రీధర్,డి.ఎం.హెచ్.ఓ. డా. వెంకటి,దివ్యాంగ శాఖ సహాయ సంచాలకులు రాజేందర్, జిల్లా సంక్షేమ అధికారులు జి. ఆశన్న, కోటాజీ,ఇలియాస్ అహ్మద్,ప్రవీణ్‌కుమార్,జిల్లా పరిశ్రమల శాఖ జి.ఎం. పవన్‌కుమార్,కలెక్టరేట్ ఏ.ఓ. విజయలక్ష్మితోపాటు వివిధ శాఖల అధికారులు,అర్జీదారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభ దశలోనే హైరిస్క్ గర్భాధారణ గుర్తించాలి

## జిల్లా వైద్యాధికారి డాక్టర్ లలితాదేవి




రంగారెడ్డి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 09 : హైరిస్కు గర్భధారణ ప్రారంభదశలోనే గుర్తించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ లలితాదేవి అన్నారు. సోమవారం డీఎంహెచ్‌వో కార్యాలయంలో ఆరోగ్య కార్యకర్తల కోసం ఐహెచ్‌ఆర్‌పి ఐడెంటిఫికేషన్ ఆఫ్ హైరిస్క్ ప్రెగ్నెన్సీ ట్రైనింగ్ నిర్వహించారు. మొదటి బ్యాచ్ శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ఆమె హాజరై శిక్షణ పూర్తి చేసిన ఏఎన్ఎంలకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సరైన ట్రాకింగ్ నిర్వహించడం సమయానుకూలంగా ఫాలోఅప్ చేయడం ద్వారా తల్లి, శిశు మరణాలను తగ్గించవచ్చు అని తెలిపారు. ఎన్సీపీ కార్డులో గర్భిణులకు సంబంధించిన అన్ని వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డాక్టర్ రాధిక, పిఓఎంసిహెచ్ డాక్టర్ పూనం, డాక్టర్ సర్వాణి, డాక్టర్ కావ్య, ఆర్మాన్ స్వచ్ఛంద సంస్థ చెందిన డాక్టర్లు, డెమో శ్రీనివాసులు, డిపిచ్ ఎన్ఓ మన్మదమ్మ పాల్గొన్నారు.

# ఎన్నికల విధులకు డుమ్మా కొడితే చర్యలు తప్పవు

▸▸ ఎన్నికల పరిశీలకులు మాయాంక మిట్టల్, జిల్లా కలెక్టర్‌నారాయణరెడ్డి ▸▸ మున్సిపల్ ఎన్నికల మూడో ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి



రంగారెడ్డి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 09) : మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది మూడో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను సాధారణ పరిశీలకులు మాయాంక మిట్టల్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, సమక్షంలో జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఎన్నికలు నిర్వహించాల్సిన ఆరు మున్సిపాలిటీలకు సంబంధించి ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు, కౌంటింగ్ సిబ్బందికి, మైక్రో అబ్జర్వర్స్ మూడవ ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. ఎవరైనా ఎన్నికల విధులకు గైర్హాజరు అయినట్లయితే ఎన్నికల నిబంధనలను అనుసరించి కఠిన చర్యలు తీసుకోబడుతాయని అని కలెక్టర్ హెచ్చరించారు. ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియలో డీపీవో సురేష్ మోహన్, పరిశ్రమలశాఖ అధికారి శ్రీలక్ష్మి, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# సేవాలాల్ మహారాజ్ జయంతోత్సవాలను విజయవంతం చేయాలి

**ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దశరథ్‌నాయక్, సేవాలాల్‌సేన రాష్ట్ర కార్యదర్శి లక్పతినాయక్**

కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 09): గిరిజన, బంజారాల ఆరాధ్యులు సంత్‌సేవాలాల్ మహారాజ్ 287వ జయంతోత్సవాలను ఈనెల 15న వైభవంగా నిర్వహించేలా ఏర్పాట్లుగావిస్తున్నట్లు ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కడ్తాల్ మాజీ జడ్‌పిటిసి జర్పుల దశరథ్‌నాయక్, సేవాలాల్‌సేన రాష్ట్ర కార్యదర్శి, గాన్గుమర్లతాండ ఉపసర్పంచ్ జర్పుల లక్పతినాయక్‌లు తెలిపారు. ఈ మేరకు సోమవారం గిరిజన సంఘాల నాయకులు, పలువురు గిరిజన ప్రజాప్రతినిధులతో కలిసి స్థానిక గిరిజన భవన్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి కార్యక్రమ నిర్వాహణపై చర్చించి కార్యాచరణ రూపొందించారు. ఈసందర్భంగా ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దశరథ్‌నాయక్, సేవాలాల్‌సేన రాష్ట్ర కార్యదర్శి లక్పతినాయక్‌లు మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను విజయంతం చేసేందుకు మండలంలోని అన్ని గారమాలు, తాండాలకు చెందిన గిరిజన సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, గిరిజన మహిళా, విద్యార్థి, యువజన సంఘాల నాయకులంతా తరలివచ్చి విజయవంతం చేయాలని దశరథ్‌నాయక్, లక్పతినాయక్‌లు పిలుపునిచ్చారు. ఈ



కార్యక్రమంలో లంబాడహక్కుల పోరాటసమితి యువజన విభాగం అధ్యక్షులు జైపాల్‌నాయక్, వివిధ గ్రామాల సర్పంచులు గోపినాయక్, దేవ్‌సింగ్ నాయక్, అమర్‌సింగ్ నాయక్, శ్రీధర్ నాయక్, శ్రీను నాయక్, ఉప సర్పంచ్ గోపాల్ నాయక్, మాజీ ఉప సర్పంచ్ శారదపాండు నాయక్, గిరిజన నాయకులు శంకర్‌నాయక్, కోట్యానాయక్, బాణావత్ శంకర్ నాయక్, శ్రీను నాయక్, రాజు నాయక్, నాగార్జున్ నాయక్, శ్రీను నాయక్, గణేష్ నాయక్, రమేష్ నాయక్, భిక్కు నాయక్, స్వామీజి, శివ నాయక్, టిక్లాల్‌నాయక్,లక్ష్మణ్‌నాయక్, కిషన్‌నాయక్, తేజునాయక్, వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# భారత్‌లో కార్నింగ్ కొత్త ఆప్టికల్ కనెక్టివిటీ

**ప్రాంతీయ AI డేటా సెంటర్లకు అండగా నిలవడమే లక్ష్యమని ప్రకటన**




హైదరాబాద్,మేజర్‌న్యూస్ : కార్నింగ్ ఇన్కార్పొరేటెడ్ పూణేలో తన కొత్త ఆప్టికల్ కనెక్టివిటీ తయారీ కేంద్రానికి భూమి పూజ నిర్వహించింది. 2012లో ఏర్పాటు చేసిన తన ప్రస్తుత ఆప్టికల్ ఫైబర్ ప్లాంట్ ప్రాంగణంలోనే దీనిని నిర్మిస్తున్నారు. ఈ కొత్త కేంద్రం ద్వారా భారతదేశం లో కార్నింగ్ తన తయారీ రంగాన్ని మరింత విస్తరించడమే కాకుండా, ఈ ప్రాంతంలో రాబోయే డిజిటల్ విప్లవానికి, అభివృద్ధి చెందుతున్న సరికొత్త సాంకేతికతలకు ఊతమివ్వనుంది. ఈ కేంద్రంలో ప్రధానంగా హైపర్‌స్కేల్ ఆధారిత డేటా సెంటర్ల కోసం ప్రత్యేకమైన ఆప్టికల్ కనెక్టివిటీ ఉత్పత్తులను తయారు చేస్తారు. గత దశాబ్ద కాలంగా, ఈ ప్రాంతంలో ఆప్టికల్ కనెక్టివిటీ పరిష్కారాలకు పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడంలో కార్నింగ్ కీలక పాత్ర పోషిస్తోంది. భారతదేశంలో వేగంగా విస్తరిస్తున్న డేటా సెంటర్ మార్కెట్‌కు మద్దతు ఇవ్వడానికి, ప్రాంతీయ డిజిటల్ మౌలిక సదుపాయాలను మెరుగుపరచ డానికి కార్నింగ్ కట్టుబడి ఉందని ఈ కొత్త కేంద్రం నిరూపిస్తోంది. ఈ సందర్భంగా కార్నింగ్ రీజినల్ సేల్స్, డేటా సెంటర్, ఉపాధ్యక్షులు విలియం వాలెస్ మాట్లాడుతూ ఈ భూమి పూజ భవిష్యత్తులో రాబోయే కనెక్టివిటీ అవసరాలను తీర్చడానికి, ఈ ప్రాంతంలో డిజిటల్ మౌలిక సదుపాయాల వృద్ధికి కార్నింగ్ ఇస్తున్న ప్రాముఖ్యతకు నిదర్శనమని అన్నారు. ఆప్టికల్ ఫైబర్ తయారీ స్థాయి నుండి హైపర్‌స్కేల్ డేటా సెంటర్లు, ఆధారిత కనెక్టివిటీ పరిష్కారాలకు మద్దతు ఇచ్చే స్థాయికి మా కార్యకలాపాలను విస్తరించడంలో ఇది ఒక ముఖ్యమైన అడుగు అని వారు పేర్కొన్నారు. కార్నింగ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సుధీర్ పిళ్లై మాట్లాడుతూ మా ఆప్టికల్ ఫైబర్ ప్లాంట్ ఇప్పుడు హైపర్‌స్కేలర్లు, ఆధారిత డేటా సెంటర్లకు సేవలు అందించడానికి సిద్ధంగా ఉంది. ఈ కొత్త కేంద్రం ద్వారా వందలాది మందికి ఉపాధి లభిస్తుందని అన్నారు. భారతదేశ తయారీ రంగ వృద్ధిలో కీలక భాగస్వామిగా ఉండాలనే మా దీర్ఘకాలిక లక్ష్యానికి, మా కస్టమర్ల పట్ల మాకున్న నిబద్ధతకు ఈ ప్రాజెక్ట్ ఒక ప్రతిబింబమని ఆయన తెలిపారు

# నిత్యం ప్రజల మధ్య ఉంటూ సేవ చేస్తా..!

▸▸ ఉంగరం గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలి ▸▸ ఇండిపెండెంట్ అభ్యర్థి బోడపోతుల లక్ష్మీ జంగయ్య గౌడ్



చేవెళ్ల, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 8) : నిత్యం ప్రజల మధ్య ఉంటూ సేవ చేస్తానని చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 3వ వార్డు (దేవునిఎర్రవల్లి) కౌన్సిలర్ స్వతంత్ర అభ్యర్థి బోడపోతుల లక్ష్మి జంగయ్య గౌడ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి రోజు సోమవారం సాయంత్రం వరకు గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి తనకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. తాను ఇండిపెండెంట్‌గా పోటీలో ఉన్నట్లు చెప్పారు. ప్రజల ఆశ్వీర్వాదం తనకు ఉండాలని కోరారు. తనను గెలిపిస్తే.. దేవుని ఎర్రవల్లి గ్రామాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా తీర్చిదిద్దుతానని తెలిపారు. ప్రజా సేవ కోసమే తాను రాజకీయాల్లోకి అడుగు పెట్టినట్లు తెలిపారు. నిస్వార్థంగా సేవ చేస్తానన్నారు. గ్రామంలో ఎవరికి ఎలాంటి కష్టం వచ్చినా తాను



ఇంటి బిడ్డలా ముందుంటానని తెలిపారు. ఒక్కసారి ప్రజా సేవ చేసే అవకాశం కల్పించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 'కిడ్జీ' సందడి!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : కిడ్జీ ప్లేస్కూల్ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. మహ్మద్ అబ్దుల్ సాది(క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్). పోలీసు అధికారులు ఎండీ అబ్దుల్ కలీం,ఎం. షరీఫ్ బేగ్, పి. జ్ఞానేశ్వర్‌రావు అతిథులుగా హాజరయ్యారు ప్రిన్సిపాల్, డైరెక్టర్-అయేషా వార్షికోత్సవాన్ని నిర్వహించారు.

## కలెక్టర్, అబ్జర్వర్ సమక్షంలో పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 09): మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతీక్ జైన్, జనరల్ అబ్జర్వర్ జి. రవి ల సమక్షంలో సోమవారం నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ జరిపించారు. ఈ ప్రక్రియను కలెక్టర్, అబ్జర్వర్ నిశితంగా పరిశీలించారు. ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్న వికారాబాద్, తాండూర్, కొడంగల్, పరిగి మున్సిపాలిటీలకు సంబంధించి ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ సుధీర్, డిఇఓ రేణుకా దేవి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు విడుదల చేయాలని హౌజింగ్ ఏపిడికి వినతి

మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 09): మాడ్గుల గ్రామపంచాయతిలో ఇండ్లులేని పేదలకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరుచేసిన ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకున్న పేదలకు వెంటనే బిల్లులు విడుదల చేయాలని కోరుతూ రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లోని హౌజింగ్ ఏపిడికి వినతిపత్రం అందజేసినట్లు మాడ్గుల మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్, ఉపసర్పంచ్ సూధిని శరత్‌రెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా మాడ్గులలో సుమారు 100 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు అప్పులు చేసి బేస్మెంట్, రూఫ్ లెవెల్, వివిధ స్థాయిల్లో ఇళ్ల నిర్మాణం చేసుకున్నారని, ఎల్3 అనే నిబంధనతో మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్మించుకున్న ఇందిరమ్మ ఇండ్లకు బిల్లులు అందక లబ్ధిదారులు ఇబ్బందులు పడుతూ స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధులను నిలదీస్తున్నారని వారు ఏపిడికి వివరించినట్లు చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకున్న పేదలందరికి ప్రభుత్వం ద్వారా వెంటనే బిల్లులు విడుదల చేయాలని ఆయనను కోరగా స్పందించిన ఏపిడి సంబంధిత అధికారుల సమన్వయంతో ఇండ్లను పరిశీలించి వెంటనే బిల్లులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్, ఉపసర్పంచ్ సూధిని శరత్‌రెడ్డిలు వివరించారు.

